సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
శనివారం 31, జనవరి 2026




# ఖమ్మం జిల్లాలో మున్సిపల్ పోరు

# హస్తం వర్సెస్ గులాబి






ఖమ్మం, జనవరి 30( సూర్య బ్యూరో ) ఖమ్మం జిల్లాలో మున్సిపల్ ఎన్నికల వేడి పీక్ స్టేజ్‌కు చేరుకుంది. నామినేషన్ల పర్వం ముగియడంతో ఇక అసలైన 'పొలిటికల్ వార్' మొదలైంది.శుక్రవారం పోటాపోటీగా నామినేషన్ లు దాఖలు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగినప్పటి నుంచి నెలకొన్న ఉత్కంఠకు తొలి అంకం పూర్తయింది. శుక్రవారం నామినేషన్ల స్వీకరణకు చివరి రోజు కావడంతో జిల్లాలోని ప్రధాన మున్సిపాలిటీలు అభ్యర్థుల కోలాహలంతో పోటెత్తాయి.

2 లో..



## ముగిసిన నామినేషన్ల పర్వం..

## హోరెత్తనున్న ప్రచారం

---

### ప్రజాసేవే లక్ష్యంగా

## గురిజాల అడుగులు



2 లో..

- పేదలకు ఉచిత వైద్యంపై ప్రత్యేక దృష్టి
- ప్రగతి ఆసుపత్రిలో ప్రతీ సోమవారం వైద్య సేవలు
- అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే పాయం మాకు స్ఫూర్తి
- మండల ప్రజలు వినియోగించుకోవాలని వినతి

---

### భారీ ఎత్తున కార్పొరేటర్ అభ్యర్థుల

## నామినేషన్ దాఖలు


- రాజకీయ పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు దాఖలు
- కాంగ్రెస్, సిపిఐ పార్టీల మధ్య పొత్తులపై కుదిరిన ఒప్పందం
- ఎవరికి ఎన్ని డివిజన్లు అనేవి కుదిరినప్పటికీ ఇంకా స్పష్టత లేదు

2 లో..



కొత్తగూడెం, సూర్య, ( మేజర్ న్యూస్)- కొత్తగూడెం కార్పొరేషన్ జరుగుతున్న ఎన్నికల ప్రక్రియలో భాగంగా శుక్రవారం చివరి రోజు భారీ ఎత్తున నామినేషన్ దాఖలు అయ్యాయి. రాజకీయ పార్టీలకు సంబంధించి అభ్యర్థులతోపాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు అందజేశారు.

---



2 లో..

### అభివృద్ధి,సంక్షేమం

## మంత్రి తుమ్మల లక్ష్యం

ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యర్రం బాలగంగాధర్ తిలక్



---

### చివరి రోజు మున్సిపాలిటీలో

## హోరాహోరీగా నామినేషన్లు

- మున్సిపాలిటీ పీఠం కోసం కాంగ్రెస్, బిఆర్ఎస్ ల పోటాపోటీ
- భారీ ప్రదర్శనతో నామినేషన్ లు దాఖలు చేసిన కాంగ్రెస్, బి ఆర్ ఎస్ శ్రేణులు

3 లో..



ఇల్లందు సూర్య ఆర్సి (మేజర్ న్యూస్)- ఇల్లందు మున్సిపాలిటీకి జరగనున్న నూతన పాలకవర్గ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ శుక్రవారం నాడు చివరి రోజు కావడంతో కాంగ్రెస్, టీఆర్ఎస్ శ్రేణులు భారీ ఎత్తున పట్టణంలో ప్రదర్శన నిర్వహించి నామినేషన్లను దాఖలు చేశారు.

# ఖమ్మం కోటపై హస్తం వర్సెస్ గులాబీ

**ఖమ్మం, జనవరి 30( సూర్య బ్యూరో )**
ఖమ్మం జిల్లాలో మున్సిపల్ ఎన్నికల వేడి పీక్ స్టేజ్‌కు చేరుకుంది. నామినేషన్ల పర్వం ముగియడంతో ఇక అసలైన 'పొలిటికల్ వార్' మొదలైంది. శుక్రవారం పోటాపోటీగా నామినేషన్ లు దాఖలు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగినప్పటి నుంచి నెలకొన్న ఉత్కంఠకు తొలి అంకం పూర్తయింది. శుక్రవారం నామినేషన్ల స్వీకరణకు చివరి రోజు కావడంతో జిల్లాలోని ప్రధాన మున్సిపాలిటీలు అభ్యర్థుల కోలాహలంతో పోటెత్తాయి. ఖమ్మం జిల్లాలో వైరా, మధిర, సత్తుపల్లి, కల్లూరు, ఏదులాపురంలలో నామినేషన్ల జోరు చూస్తుంటే.. ఈసారి మున్సిపల్ పోరు 'నువ్వా-నేనా' అన్నట్లు సాగడం ఖాయమనిపిస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీ తన పట్టు నిలుపుకోవాలని చూస్తుండగా, బీఆర్ఎస్ తన పూర్వవైభవం కోసం సిపిఎం తో జతకట్టి గట్టిగా పోరాడుతోంది.

**వైరాలో కాంగ్రెస్ జోరు.. స్వతంత్రుల పోటీ!**
వైరా మున్సిపాలిటీలో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. ఇక్కడ 20 వార్డులకు గాను ఏకంగా 156 మంది అభ్యర్థులు బరిలో నిలవడం విశేషం. మొత్తం 190 సెట్ల నామినేషన్లు దాఖలు కాగా, కేవలం చివరి రోజే 128 మంది నామినేషన్లు వేయడం ఇక్కడి పోటీ తీవ్రతను తెలియజేస్తోంది. కాంగ్రెస్ 92 నామినేషన్లతో అత్యంత దూకుడుగా ఉంది. బీఆర్ఎస్ 42 నామినేషన్లతో గట్టి పోటీనిస్తోంది. బీజేపీ, సీపీఎం పార్టలు వరుసగా 21, 8 నామినేషన్లు దాఖలు చేశాయి. ఇక్కడ 17 మంది స్వతంత్రులు బరిలో ఉండటం ప్రధాన పార్టీల ఓట్ల చీలికపై ప్రభావం చూపే అవకాశం ఉందంటున్నారు.

**మధిరలో రికార్డు స్థాయి నామినేషన్లు !**
ఉమ్మడి జిల్లాలోనే కీలకమైన మధిర మున్సిపాలిటీలో చివరి రోజు నామినేషన్ల జాతర కనిపించింది. 22 వార్డులకు గాను ఏకంగా 178 నామినేషన్లు వచ్చాయి. ఇక్కడ కాంగ్రెస్ 86 నామినేషన్లతో తన పట్టును చాటుకోగా, బీఆర్ఎస్ 40 నామినేషన్లతో రేసులో ఉంది. బీజేపీ 21 నామినేషన్లతో ఉనికి చాటుకోగా, జనసేన పార్టీ వైపు యువత మొగ్గు చూపడం విశేషం.

**సత్తుపల్లి, కల్లూరు: హోరాహోరీ పోరు!**
సత్తుపల్లి, కల్లూరు ప్రాంతాల్లో కూడా నామినేషన్ల పర్వం ఊపందుకుంది. కల్లూరులో 20 వార్డులకు గాను అత్యధికంగా 159 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇక సత్తుపల్లిలో 23 వార్డుల్లో 59 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇక్కడ ప్రధాన పార్టీల మధ్య త్రిముఖ పోటీ నెలకొనే సూచనలు కనిపిస్తున్నాయి.

ఎదులాపురం భారీగా నామినేషన్ల వెల్లువ!
పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఎదులాపురం మున్సిపాలిటీలో నామినేషన్ల సంఖ్య రికార్డులను తాకింది. 32 వార్డులకు గాను 241నామినేషన్లు దాఖలయ్యాయి. ఇక్కడ ప్రతి వార్డులోనూ సగటున 6 నుండి 7 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు.

గెలుపు గుర్రం ఎవరిది ?
నామినేషన్ల ఘట్టం ముగియడంతో ఇక అందరి దృష్టి ప్రచారంపైనే ఉంది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను నమ్ముకోగా, బీఆర్ఎస్ స్థానిక సమస్యలు, అభివృద్ధి మంత్రాన్ని జపిస్తోంది. బీజేపీ కూడా ఈసారి గణనీయమైన స్థానాల్లో నామినేషన్లు వేసి తన ఓటు బ్యాంకును పెంచుకోవాలని చూస్తోంది. పార్టీల నుంచి టికెట్ ఆశించి భంగపడిన వారు స్వతంత్రులుగా నామినేషన్లు వేయడం పార్టీల అధిష్టానానికి తలనొప్పిగా మారింది. రేపటి నుంచి అభ్యర్థులు ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. జనసేన, బీజేపీ వైపు యువ అభ్యర్థులు మొగ్గు చూపడం ఈ ఎన్నికల్లో కొత్త మార్పుగా కనిపిస్తుంది.
మున్సిపల్ కార్యాలయాలు నామినేషన్ల సందడితో కిక్కిరిసిపోయాయి. అధికారుల పర్యవేక్షణలో స్క్రూటినీ ప్రక్రియ ముగిసిన తర్వాత బరిలో ఎంతమంది మిగులుతారో చూడాలి. ఖమ్మం జిల్లా రాజకీయాల్లో ఈ మున్సిపల్ ఎన్నికలు రాబోయే రాజకీయ భవిష్యత్తుకు దిక్సూచిగా మారనున్నాయి.

# భారీ ఎత్తున కార్పొరేటర్ అభ్యర్థుల నామినేషన్ దాఖలు








ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తొలి రోజు మూడు నామినేషన్ దాఖలు కాగా రెండవ రోజు 138 నామినేషన్ దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు వెల్లడించారు. నామినేషన్ ప్రక్రియ చివరి రోజు కార్పొరేషన్ లోని 60 డివిజన్లకు సంబంధించి బరిలో దిగి అభ్యర్థులు తమతమ నామినేషన్లను దాఖలు చేశారు. కాగా నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు నామినేషన్ల సెంటర్లకు చేరుకోవడంతో ఐదు గంటలకు గడువు ముగిసిపోయినప్పటికీ మరికొంత సమయాన్ని అధికారులు వెచ్చించారు.

**= కాంగ్రెస్, సిపిఐ పార్టీల మధ్య కుదిరిన పొత్తు-**
కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల పురస్కరించుకొని అధికార కాంగ్రెస్, సిపిఐ పార్టీల మధ్య పొత్తు కుదిరినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే పొత్తులు కుదిరినప్పటికీ, ఏ పార్టీకి ఎన్ని డివిజన్లు అనేది కూడా ఒక కొలిక్కి వచ్చినట్లు విశ్వసినీయంగా తెలుస్తోంది. పొత్తులు వడంబడికి జరిగినప్పటికీ ఏ పార్టీకి ఏ ఏ డివిజన్లు కేటాయించే విషయంపై ఇంకా అస్పష్టతగానే ఉన్నట్లు ఆయా పార్టీల వర్గాలను సంబంధించి కొంతమంది ద్వారా తెలుస్తోంది. అయితే కాంగ్రెస్ పార్టీతో ఇప్పటికే సిపిఎం పార్టీ కి ఒప్పందం కుదిరినట్టు ఆ రెండు పార్టీలు బహిరంగంగానే చెబుతున్నాయి. 21వ డివిజన్, 31 వ డివిజన్ ను సిపిఎం పార్టీకి కేటాయించినట్లు ఆ పార్టీ నాయకులు వెల్లడించారు. వారికి కేటాయించిన డివిజన్లలోనే సిపిఎం పార్టీ అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్,



సిపిఐ పార్టీల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం కాంగ్రెస్కు 35 డివిజన్లు, సిపిఐ కి 21, సిపిఎం కు రెండు, తెలుగుదేశం పార్టీకి రెండు చొప్పున వడంబడిక కుదిరినట్టు తెలుస్తోంది. అయితే ఏ పార్టీకి ఏ డివిజన్ అన్నది ఆ రెండు పార్టీలు మధ్య స్పష్టత కుదరలేదని తెలుస్తోంది. ఫిబ్రవరి మూడో తేదీన నామినేషన్ విత్ డ్రా వరకు ఆ రెండు పార్టీల అభ్యర్థుల మధ్య ఉత్కంఠత నెలకొనే పరిస్థితి ఏర్పడింది. అయితే డివిజన్ స్పష్టత లేకపోవడంతో ఉభయ పార్టీలకు సంబంధించిన అభ్యర్థులు నామినేషన్లను మాత్రం ఎన్నికల అధికారులకు అందజేశారు. ఏ డివిజన్ ఏ పార్టీకి అని తేలిన అనంతరం నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులతో సమావేశమై ఉన్న పరిస్థితులను స్పష్టం చేసి పార్టీకి చెందిన బీఫారాలు అందిస్తారని తెలుస్తోంది.

**- ఇదిలా ఉండగా దూకుడు మీద ఉన్న బిఆర్ఎస్.**
కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల దృష్టిలో పెట్టుకుని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అత్యధిక డివిజన్లను గెలుచుకోవడంతోపాటు మేయర్ పదవిని కైవసం చేసుకునేందుకు దూకుడుగా ప్రచారం చేస్తోంది. ఇతర పార్టీల నుంచి భారీ ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో ర్చుకుంటున్నారు. తొలుత కాంగ్రెస్ పార్టీకి చెందిన



బీమా శ్రీధర్, ఆయన సతీమణి మాజీ కౌన్సిలర్ బీమా శ్రీవల్లి ఆ పార్టీకి రాజీనామా చేసి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సమక్షంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వద్ద పార్టీలో చేరారు. అలాగే బిజెపి పార్టీ నుంచి బలమైన నాయకులుగా ఉన్న శివకృష్ణ, ఆయన తల్లి మాజీ కౌన్సిలర్ లక్ష్మీబాయమ్మల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కాగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకుని నాయకుల ఆలోచన ప్రకారం కార్పొరేషన్ ఎన్నికల బరిలో దిగేందుకు నామినేషన్ కూడా దాఖలు చేశారు. ఇకపోతే బిజెపి కూడా తమ పార్టీ అభ్యర్థులను ఎన్నికల బరిలో దింపేందుకు నామినేషన్ దాఖలు చేయించడం జరిగింది. బిజెపి పట్టణ కమిటీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి సూచనలు మేరకు అన్ని డివిజన్లలో తమ అభ్యర్థులతో నామినేషన్ దాఖలు చేయించారు. నామినేషన్లు ఉపసంహరణ జరిగే ఫిబ్రవరి3వ తేదీ అనంతరం ఎన్నికల బరిలో ఎవరు ఉంటారు అనేది తెలుస్తుంది.

# ప్రజాసేవే లక్ష్యంగా గురిజాల అడుగులు

మణుగూరు ఆర్ సి ; మానవ సేవయే..మాధవ సేవ అనే సూక్తిని నిజం చేసే విధంగా.. పేదలకు వైద్య సేవలు అందించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు గురిజాల గోపి అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం అంబేద్కర్ సెంటర్ లోని రేణుక చౌదరి క్యాంపు కార్యాలయం నందు మీడియా మిత్రుల సమావేశశీ మాట్లాడారు. మాజీ కేంద్ర మంత్రి,రాజ్యసభ సభ్యులు శ్రీమతి గారపాటి రేణుక చౌదరి గారి ఆశీస్సులతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంధాలయ చైర్మన్ శ్రీ పసుపులేటి వీరబాబు గారి సహకారంతో మణుగూరులో ప్రసిద్ధి చెందిన ప్రగతి హాస్పిటల్ ఆధ్వర్యంలో మణుగూరు మండలంలోని నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి అన్ని రకాల వసతులు కల్పించనున్నారని గురజాల గోపి తెలియజేశారు. అనంతరం ఈ వైద్య సేవలు ప్రతి సోమవారం అందుబాటులో ఉంటాయని నిరుపేదలు వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రతీ సోమవారం జరిగే వైద్య సేవలకు.. సేవా దృక్పథంతో పెనుగంచిపోలు తిరుపతమ్మ తల్లి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ శ్రీ నూతల పాటి చెన్న కేశవలు,రాణి దంపతులు తమ వంతు సహకారాన్ని అందించనున్నట్లు గోపి తెలిపారు. మణుగూరు మండలంలోని నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతోనే వైద్య సేవలతో పాటు ఉచితశీగా వారికి అవసరమయ్యే మందులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతీ సోమవారం రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు దగ్గరుండి వైద్య సేవలను నిర్వహిస్తూ.. సేవా కార్యక్రమాలలో ఉంటారన్నారు. మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, పినపాక నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేదవారి కళ్లల్లో ఆనందం చూసే విధంగా తాను కూడా ఇలాంటి వైద్య సేవలను నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అందరూ ఆరోగ్యంతో ఉండాలనేదే తమ లక్ష్యమన్నారు. సమావేశంలో ప్రగతి ఆసుపత్రి చైర్మన్ శ్రావణ్ కుమార్,రేణుకా అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ, మహిళా సీనియర్ నాయకురాళ్లు ఎం డి షబానా,కోరి శ్యామల, కన్నాపురం వసంత,రెడ్డిబోయిన రేణుక,దేరంగుల సుజాత,కన్నాపురం శైలజ,బాడిష పార్వతి, సౌజన్య డాకూరి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి,సంక్షేమం
## మంత్రి తుమ్మల లక్ష్యం : తిలక్



సమగ్రాభివృద్ధి తో పాటు సామాన్యుల సంక్షేమమే లక్ష్యంగా తుమ్మల నాగేశ్వరావు పనిచేస్తున్నారని ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యర్రం బాలగంగాధర్ తిలక్ తెలిపారు. ఖమ్మం నగరంలో ప్రకాష్ నగర్ నుంచి ధనుసులాపురం వరకు రోడ్డు విస్తరణను చేపట్టారు. 155 కోట్ల తో గ్రైన్ మార్కెట్ అభివృద్ధిలో భాగంగా 66 అడుగులగా రోడ్డును విస్తరిస్తున్నారని తెలిపారు. దానివలన ప్రభుత్వ స్థలంలో నివసిస్తున్న నిరుపేదలు కొందరు నష్టపోవడం జరిగిందని తిలక్ తెలిపారు. విషయం తెలిసిన వెంటనే మంత్రి తుమ్మల నాగేశ్వరావు సూచనలు మేరకు అధికారులను తీసుకొని క్షేత్రస్థాయికి వెళ్లి అర్హులైన వారందరికీ అల్లిపురంలో డబల్ బెడ్ రూములు ఇండ్లను వెంటనే మంజూరు చేసి ఖమ్మం అర్బన్ తాసిల్దార్ చేతుల మీదుగా లబ్ధిదారులకి అందజేయటమే కాకుండా దగ్గరుండి గృహప్రవేశం చేయించడం జరిగిందన్నారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారని మంత్రి తుమ్మలకు లబ్ధిదారులతో పాటు తాను కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తిలక్ తెలిపారు. సమస్య పరిష్కారానికి రాత్రికి రాత్రే స్పందించి తెల్లవారి కల్లా యుద్ధ ప్రాతిపదికన లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేయించడం మంత్రి తుమ్మల కే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గజ్జల లక్ష్మి మరియు నాయకులు పత్తికొండ శ్రీనివాస్ గజ్జల వెంకన్న దానాల వెంకటరమణ కలిమి భద్రయ్య కలిమి శీను తదుర్లు పాల్గొన్నారు

# ఏఐ జాక్టో చలో ఢిల్లీ ని విజయవంతం చేయండి



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, టెట్ నుండి 2009కి ముందు నియమితులైన సీనియర్ ఉపాధ్యాయులను మినహాయించాలని ,సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పాఠశాలల విలీనం మూసివేతను నిలిపివేసి ఖాళీలను భర్తీ చేయాలని,జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని,కాంట్రాక్టు,తాత్కాలిక ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని,ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలనే ప్రధానమైన డిమాండ్ల సాధన కొరకు ఫిబ్రవరి 5న ఏఐ జాక్టో ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించబోయే ధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్)జిల్లా అధ్యక్షులు,జిల్లా విద్యా పరిరక్షణ కమిటీ అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ కోరారు.శుక్రవారంటిపిటిఎఫ్ టేకులపల్లి మండల ప్రధాన కార్యదర్శి పూనెం సమ్మయ్య అధ్యక్షతన ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల గంగారంలో జరిగిన ,ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతూ, 2009కి ముందు నియమితులైన ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించడానికి ,విద్యా హక్కు చట్టం 2009ను వెంటనే సవరించాలని,ఉద్యోగ ఉపాధ్యాయులకు శాపంగా మారిన, జాతీయ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి న్యాయం చేయాలన్నారు.ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరూ పట్టభద్రులైనందున, వారందరికీ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఏఐ జాక్టో,టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5న ఢిల్లీలో జరగబోయే నిరసన ధర్నా ను, ఉపాధ్యాయునీ ,ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల కార్యదర్శి జి.నందా,ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బి.వాల్యా నాయక్,ఉపాధ్యాయులు మోకాళ్ళ శ్రీనివాసరావు,డి.వీరన్న,కె.భిక్షమయ్య,కె.రమేష్,మోకాళ్ళ రాంబాబు పాల్గొన్నారు.

# కెసిఆర్ సిట్ నోటీసులపై బిఆర్ఎస్ నిరసన..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–ఫోన్ ట్యాపింగ్ అంటూ అక్రమ కేసులతో అంచివేయాలని చూస్తే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని బిఆర్ అంబేద్కర్ సెంటర్లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి– బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కు సీట్ నోటీసులు ఇచ్చారని, ఇలాంటి నోటీసులకు భయపడే నైజం బిఆర్ఎస్ నాయకులకు లేదని, చావు అంచులకు వెళ్లి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ బాపు కేసీఆర్ అని, ఆయన పాలనలో దేశంలోనే రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా తీర్చిదిద్దారని, సాగు నీటి ప్రాజెక్టులు పూర్తి చేసి లక్షల ఎకరాలు సాగునీరు అందించిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని, ప్రభుత్వ వైఫల్యాలు ఎండ కట్టినందుకు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయనందుకు ప్రశ్నిస్తే మచ్చలేని వ్యక్తి కెసిఆర్ కు అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రతీకార చర్యలో భాగంగా సిట్ నోటీసులు జారీ చేయడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని పాలన మీద దృష్టి పెట్టాలి తప్ప ప్రశ్నించిన నాయకులపై కేసులు పెట్టడం మానుకోవాలని హితావు పాలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సున్నం లలిత, మాజీ ఎంపీటీసీ ఆయిలూరి కృష్ణారెడ్డి, పార్టీ ఉపాధ్యక్షులు కొత్తూరు వెంకటేశ్వరావు, నాయకులు భారత రాంబాబు, పానుగంటి రాఘవులు, మడివి సూర్యం, చల్లా రమేష్, పెద్ద గౌండ్ల పుల్లారావు, వాడే రాంబాబు, సున్నం చిరంజీవి, సున్న వెంకట్, పర్సా మాధవరావు, లాకావత్ సత్యనారాయణ, చల్లా రాంబాబు, వద్దే సత్యం, ఇనపనూరు రాంబాబు, తాటి భద్రం, చిన్న నాగేశ్వరావు, కిషోర్ చారి, గోపి, రమేష్, జమలయ్య, నాగు తదితరులు పాల్గొన్నారు.

# చివరి రోజు మున్సిపాలిటీలో హోరాహోరీగా నామినేషన్లు



ఈ సందర్భంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయం నుండి 24 వార్డులకు ఎంపికైన కౌన్సిలర్ అభ్యర్థులు, కార్యకర్తలు, నాయకులు, పెద్ద ఎత్తున పట్టణంలో ర్యాలీ ర్యాలీతో వెళ్లి మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా గోవింద్ సెంటర్లో జరిగిన ప్రచార సభలో ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కి ఇంతటి ఆదరణ లభించింది అంటే కేవలం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలేనని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అహర్నిశలు కష్టపడుతున్నారని అన్నారు. ఇల్లందు అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని, ఇల్లందు మున్సిపాలిటీఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి వచ్చిన మాజీ కౌన్సిలర్ కొండపల్లి సరిత గణేష్ దంపతులను పార్టీ కండకప్పి ఆహ్వానించారు. పట్టణ ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వం చేయూతతో అభివృద్ధి చేసే ప్రతి వ్యక్తికి పార్టీలో చోటు ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొండపల్లి సరిత మాట్లాడుతూ తనను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు , ఏఐసిసి నేషనల్ కోఆర్డినేటర్ ఎండి కాజా గౌస్ మొయినుద్దీన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ కార్యదర్శి ఎండి ఇబ్రహీం లక కృతజ్ఞతలు తెలిపారు. ఇకనుంచి ఎమ్మెల్యే కోరం కనకయ్య సారధ్యంలో పనిచేస్తానని సరిత అన్నారు.



**– మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ ఆధ్వర్యంలో**

ఇల్లందు మాజీ శాసన సభ్యురాలు బానోతు హరిప్రియ హరి సింగ్ నాయక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు ఇల్లందు పట్టణంలో భారీ ప్రదర్శనగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక పాత బస్టాండ్ లో జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే హరిప్రియ నర్సింగ్ నాయక్, ఎన్నికల ఇన్చార్జి ఆర్జెడి కృష్ణ మాట్లాడుతూ ఇల్లందు పట్టణ అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే జరిగిందని అన్నారు. ఇల్లందు మండల ప్రజల చిరకాల స్వప్నమైన ఆర్టీసీ బస్ డిపోను టిఆర్ఎస్ ప్రభుత్వమే తీసుకొచ్చిందని, బుగ్గ వాగు ప్రక్షాళన,వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం, వార్డుల్లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, సెంట్రల్ లైటింగ్ లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని అన్నారు. కెసిఆర్, కేటీఆర్ ఇల్లందు పట్టణానికి కోట్లాది రూపాయలను నిధులను ఇచ్చి అభివృద్ధి చేసిన విషయం ప్రజలకు తెలుసునని, ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ ఇల్లందు పట్టణ అధ్యక్షులు ఎండి జబ్బార్ అధ్యక్షత వహించగా ఇల్లందు వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ హరి సింగ్ నాయక్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సంయుక్త కార్యదర్శి ఎస్ రంగనాథ్,సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, టేకులపల్లి టిఆర్ఎస్ నాయకులు దల్ సింగ్, సురేందర్, ఇల్లందు మండల అధ్యక్షులు శీలం రమేష్, హరికృష్ణ యాదవ్,మాజీ కౌన్సిలర్లు జెకె శ్రీను, ఎలమందల వీణ, తోట లలితా శారద, మాజీ అధ్యక్షులు యలమద్ది రవి, రేణుక, ధనలక్ష్మి, నారాయణమ్మ, రామ్ లాల్, గిన్నారపు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

**– బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ ఆశావాహులు**

ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ ను ఆశించి పరాభవం చెందిన ఆశవాహులు పింగళి నరేష్, సిరిమల్లె రాజు, వినోద, ఆర్మీ రవి తో పాటు మరో ఇద్దరిని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ హరి సింగ్ నాయక్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అదేవిధంగా సిపిఎం పార్టీ బి ఆర్ ఎస్ కు మద్దతు తెలుపుతున్నట్లు ఆ పార్టీ నాయకులు నబి తెలిపారు.



# ఘనంగా పంచాయతీ కార్యదర్శి జన్మదిన వేడుకలు

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–అన్నపురెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి పఠన్ యూనిస్ ఖాన్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లాకావత్ లక్ష్మి ఆధ్వర్యంలో పంచాయితీ పాలకవర్గ సిబ్బంది, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు ఆధ్వర్యంలో వేరువేరుగా జన్మదిన వేడుకలు ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేశారు. ఆయనకు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉప సర్పంచ్ మారగాని అశోక్, వార్డు సభ్యులు పానుగంటి రాఘవులు, మడివి సూర్యం, మాజీ ఎంపీపీ సున్నం లలిత, ఎంపీటీసీ ఆయిలూరి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ సున్నం చిరంజీవి, నాయకులు భారత రాంబాబు, సున్నం వెంకట్,పెద్దగౌండ్ల పుల్లారావు, చల్లా రమేష్, పర్సా మాధవ, సత్యం, వెంకటేశ్వరావు, రాంబాబు, సత్యనారాయణ, ముత్యాల రాము, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





సూర్య
www.suryaa.com
శనివారం 31, జనవరి 2026

# ఊరంత ఒక్కటిగా కదిలి జూపల్లి రమేష్ నామినేషన్ దాఖలు

- జూపల్లి వెంటే అశ్వారావుపేట ఉందని నిరూపించిన ప్రజానీకం
- భారీగా 2000మంది పై చిలుకు హాజరైన అశేష జనవాహిని
- అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా
- మంత్రి పొంగులేటి సన్నిహితులు జూపల్లి రమేష్ శశికళ దంపతుల నామినేషన్లు
- సిపిఎం నేతల మద్దతుతో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ







అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ దూకుడుగా ముందుకు సాగుతోంది. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అత్యంత సన్నిహితులు, కాంగ్రెస్ పార్టీ నమ్మకమైన నాయకులు జూపల్లి రమేష్, శశికళ దంపతులు అశ్వారావుపేట మున్సిపాలిటీలో రెండు వార్డులకు అధికారికంగా నామినేషన్లు దాఖలు చేయడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. నామినేషన్ దాఖలు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పార్టీ జెండాలు, నినాదాలతో నామినేషన్ కేంద్రం పరిసరాలు కాంగ్రెస్ మయం అయ్యాయి. అభ్యర్థులకు మద్దతుగా కాంగ్రెస్ జిందాబాద్, అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ కావాలి వంటి నినాదాలతో వాతావరణం ఉత్సాహంగా మారింది. నామినేషన్ అనంతరం అశ్వారావుపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని అభ్యర్థులకు అండగా నిలిచారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో పాటు, కాంగ్రెస్ కు బహిరంగంగా మద్దతు ప్రకటించిన సిపిఎం నేతలు, కార్యకర్తలు కూడా ఈ ర్యాలీలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గుర్రాల చెరువు నుండి పట్టణంలోని ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాలు, నివాస ప్రాంతాల గుండా సాగిన ఈ ర్యాలీ ప్రజల దృష్టిని ఆకర్షించింది. మహిళలు, యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ర్యాలీ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాలు ఎగిరిపడగా, డప్పులు, నినాదాలతో అశ్వారావుపేట పట్టణం రాజకీయ ఉత్సాహంతో నిండిపోయింది.

– ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ

అశ్వారావుపేట మున్సిపాలిటీని అభివృద్ధి బాట పట్టించాలంటే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలి. అర్హత, అనుభవం ఉన్న అభ్యర్థులను గెలిపిస్తే పట్టణ ప్రజల సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తాం. జూపల్లి రమేష్, శశికళ దంపతులు ప్రజల మధ్య నుంచే ఎదిగిన నాయకులు. వారి సేవా దృక్పథం అందరికీ తెలుసు అని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పేదల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. మున్సిపాలిటీలో తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జూపల్లి రమేష్, శశికళ దంపతులు మాట్లాడుతూ తమపై విశ్వాసం ఉంచిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి, ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేసి, అశ్వారావుపేట మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, పట్టణ నాయకులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, సిపిఎం నేతలు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# బొజ్జాయిగూడెం సమ్మక్క-సారలమ్మలను దర్శించుకున్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

ఇల్లందు రురల్ ,సూర్య (మేజర్ న్యూస్ )– సమ్మక్క–సారలమ్మ జాతర సందర్భంగా జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ఇల్లందు మండలం బొజ్జాయిగూడెం గద్దెలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సందర్శించారు. సమ్మక్క–సారలమ్మ గద్దెలను ఎస్పీ దర్శించుకున్నారు. గద్దెల దర్శనార్థం విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటుచేసిన బందోబస్తును పరిశీలించారు. అక్కడ విధులలో ఉన్న అధికారులు,సిబ్బందికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి వెంకన్నబాబు,సీఐ సురేష్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజాసేవే లక్ష్యంగా గురిజాల అడుగులు

- పేదలకు ఉచిత వైద్యంపై ప్రత్యేక దృష్టి
- ప్రగతి ఆసుపత్రిలో ప్రతీ సోమవారం వైద్య సేవలు
- అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పాయం మాకు స్ఫూర్తి
- మండల ప్రజలు వినియోగించుకోవాలని వినతి



మణుగూరు ఆర్ సి ; మానవ సేవయే..మాధవ సేవ అనే సూక్తిని నిజం చేసే విధంగా.. పేదలకు వైద్య సేవలు అందించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు గురిజాల గోపి అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం అంబేద్కర్ సెంటర్ లోని రేణుక చౌదరి క్యాంపు కార్యాలయం నందు మీడియా మిత్రుల సమావేశశీ మాట్లాడారు. మాజీ కేంద్ర మంత్రి,రాజ్యసభ సభ్యులు శ్రీమతి గారపాటి రేణుక చౌదరి గారి ఆశీస్సులతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంధాలయ చైర్మన్ శ్రీ పసుపులేటి వీరబాబు గారి సహకారంతో మణుగూరులో ప్రసిద్ధి చెందిన ప్రగతి హాస్పిటల్ ఆధ్వర్యంలో మణుగూరు మండలంలోని నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి అన్ని రకాల వసతులు కల్పించనున్నారని గురజాల గోపి తెలియజేశారు. అనంతరం ఈ వైద్య సేవలు ప్రతి సోమవారం అందుబాటులో ఉంటాయని నిరుపేదలు వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రతీ సోమవారం జరిగే వైద్య సేవలకు.. సేవా దృక్పథంతో పెనుగంచిపోలు తిరుపతమ్మ తల్లి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ శ్రీ నూతల పాటి చెన్న కేశవలు,రాణి దంపతులు తమ వంతు సహకారాన్ని అందించనున్నట్లు గోపి తెలిపారు. మణుగూరు మండలంలోని నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతోనే వైద్య సేవలతో పాటు ఉచితశీగా వారికి అవసరమయ్యే మందులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతీ సోమవారం రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు దగ్గరుండి వైద్య సేవలను నిర్వహిస్తూ.. సేవా కార్యక్రమాలలో ఉంటారన్నారు. మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, పినపాక నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేదవారి కళ్లల్లో ఆనందం చూసే విధంగా తాను కూడా ఇలాంటి వైద్య సేవలను నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అందరూ ఆరోగ్యంతో ఉండాలనేదే తమ లక్ష్యమన్నారు. సమావేశంలో ప్రగతి ఆసుపత్రి చైర్మన్ శ్రావణ్ కుమార్,రేణుకా అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ, మహిళా సీనియర్ నాయకురాళ్లు ఎం డి షబానా,కోరి శ్యామల, కన్నాపురం వసంత,రెడ్డిబోయిన రేణుక,డేరంగుల సుజాత,కన్నాపురం శైలజ,బాడిష పార్వతి, సౌజన్య డాకూరి తదితరులు పాల్గొన్నారు.




# స్మార్ట్ కిడ్జ్‌లో అంబరాన్నంటిన క్రీడా సంబురం

- స్మార్ట్ కిడ్జ్ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన జిల్లా క్రీడా అధికారి (DYSO) T.సునీల్ రెడ్డి.

-పోటాపోటీగా విద్యార్థుల ఆటల పోటీలు.

- క్రీడా స్ఫూర్తిని చాటిచెప్పిన స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు

















**ఖమ్మం, సూర్య ఎడ్యుకేషన్ న్యూస్....**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శుక్రవారం క్రీడా సంబురాలు అంబరాన్నంటాయి. పాఠశాల చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ విద్యార్థుల క్రీడా నైపుణ్యాలను వెలికితీసాయి. తొలుత ముఖ్య అతిథి జిల్లా క్రీడాబివృద్ధి అధికారి (డీూ) తుంబూరు సునీల్ రెడ్డి క్రీడాజ్యోతిని వెలిగించి రంగురంగుల బెలూన్లను ఆకాశంలోకి ఎగరవేసి క్రీడా పోటీలను ప్రారంభించారు.
ఈ సందర్భంగా డి ఎస్ డి ఓ సునీల్ రెడ్డి మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో అన్ని రంగాలలో ఉన్నత స్థాయిలో రాణించాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రోత్సహించడానికి పాఠశాల యాజమాన్యం నిర్వహిస్తున్న స్పోర్ట్స్ మీట్ పట్ల అభినందనలు తెలిపారు. గెలుపోటములను స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలని కోరారు.స్మార్ట్ కిడ్జ్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి క్రీడా పోటీలలో పతకాలు సాధించడం హర్షనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో ఇకముందు ఉన్నత స్థాయి క్రీడా వేడుకలలో నైపుణ్యాలను ప్రదర్శించాలని ఆకాంక్షించారు. పాఠశాల చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లా డుతూ విద్యార్థుల క్రీడా ప్రతిభను వెలికి తీయడానికి ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా వార్షిక స్పోర్ట్స్ మీట్ ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలలో పాఠశాలలోని అన్ని తరగతుల విద్యార్థులు దాదాపు 270 మంది వివిధ పోటీలలో తమ సత్తా చూపుతున్నారని పేర్కొన్నారు. చదువుతోపాటు అన్ని రంగాలలో తమ పాఠశాల విద్యార్థులను ఉన్నతంగా రాణించేలా తీర్చిదిద్దుతున్నామని తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు వివిధ క్రీడలలో నిర్వహించిన పోటీలలో విద్యార్థులు పోటాపోటీగా పాల్గొన్నారు. విద్యార్థులకు కబడ్డీ , కో కో, రన్నింగ్, లాంగ్ జంప్, హార్డిల్స్, మ్యూజికల్ చైర్, ఆబ్స్టాకిల్ రేస్, బ్యాగ్ ప్యాకింగ్ రేస్, మ్యాథ్ రేస్, బాల్ అండ్ క్యాప్ రేస్, సాక్ రేస్, జిగ్ జాగ్ రేస్ , బాల్ కలెక్షన్ రేస్, ఫ్లెమింగో రేస్, లెమన్ అండ్ స్పూన్ రేస్, చికెన్ రేస్, క్యాచ్ ది కోన్, కలెక్టింగ్ ద క్యాప్స్ రేస్, హెడ్ అండ్ హ్యాండ్ బ్యాలెన్సింగ్ , స్కిప్పింగ్, క్యాప్ ద కోన్ రేస్ తదితర క్రీడా పోటీలలో విద్యార్థులు తమ క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించారు. స్పోర్ట్స్ మీట్ శనివారం సాయంత్రం వరకు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానోత్సవం నిర్వహిస్తామని పాఠశాల చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య తెలిపారు. ఈ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.













# మహిళా క్రికెటర్లకు బంగారు భవిష్యత్తు

- గెలుపోటములను పట్టించుకోకుండా ముందుకు సాగండి

- ఇందిరాగాంధీ జాతీయ మహిళా టి20 క్రికెట్ టోర్నీలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

- క్రీడాకారులకు పౌష్టికాహార కిట్లు అందజేత

**ఖమ్మం, సూర్య ఎడ్యుకేషన్ న్యూస్....**

మన అమ్మాయిలు ఐసీసీ వరల్డ్ ఛాంపియన్ షిప్ గెలిచాక.. మహిళా క్రికెట్ కు మరింత ఆదరణ పెరిగిందని, బంగారు భవిష్యత్తు ఉంటుందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శుక్రవారం ఖమ్మంలోని ఎస్ఆర్అండ్ బీజీఎన్ఆర్ కళాశాల మైదానంలో ఇందిరాగాంధీ ఐదో జాతీయ సీనియర్ మహిళా టీ-20 క్రికెట్ టోర్నీని ప్రారంభించి, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రికెటర్లకు పౌష్టికాహారంతో కూడిన స్నాక్స్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగ అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యమిస్తుందని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ.. ప్రతిభ కలిగిన వారిని ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు కృషి జరుగుతోందని, గెలుపోటములను పట్టించుకోకుండా పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. పోటీలను విజయవంతంగా కొనసాగిస్తున్న నిర్వాహకులు ఎండి.మతిన్ ను ఎంపీ అభినందించారు. బ్యాట్ పట్టి.. జోష్ నింపి ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి.. మహిళా క్రికెటర్లతో కలిసి కాసేపు క్రికెట్ ఆడారు. బ్యాట్ పట్టి.. ఉత్సాహంగా ఆడి క్రీడాకారుల్లో కొత్త ఉత్సాహం నింపారు. సీఎం కప్ క్రీడా పోటీల సందర్శన, సింథటిక్ ట్రాక్ పనుల పరిశీలన సర్దార్ పటేల్ స్టేడియంలోని స్విమ్మింగ్ పూల్ పరిసరాల్లో కొనసాగుతున్న సీఎం కప్ క్రీడా పోటీలను ఎంపీ రఘురాం రెడ్డి పరిశీలించారు. అలాగే.. స్టేడియంలో కొనసాగుతున్న సింథటిక్ ట్రాక్ నిర్మాణ పనులను పరిశీలించి.. నాణ్యతగా కాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో..: జిల్లా క్రీడల అధికారి సునీల్ రెడ్డి, కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్, కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, తుమ్మా అప్పిరెడ్డి, పలువురు నాయకులు, క్రీడా అధికారులు, కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.







# నారాయణ పాఠశాల (జమ్మిబండ) విద్యార్థులకు 'నాసా' కిట్ల పంపిణీ

– ముఖ్య అతిథిగా డాక్టర్ జి. వాల్య





ఖమ్మం, సూర్య ఎడ్యుకేషన్ న్యూస్....

ఖమ్మం నగరంలోని జమ్మిబండ నారాయణ పాఠశాలలో 'నాసా' (NASA) ఆస్పిరెంట్స్ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు సైన్స్ కిట్లను పంపిణీ చేశారు . ఈ కార్యక్రమానికి ఏజీఎం రాంకీ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాటనీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. వాల్య ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు కిట్లను అందజేశారు . ఈ సందర్భంగా డాక్టర్ జి. వాల్య మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నతనం నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు . అంతరిక్ష పరిశోధనల పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు నారాయణ విద్యాసంస్థలు తీసుకుంటున్న ఈ చొరవ అభినందనీయమని . మొక్కల జీవశాస్త్రానికి , అంతరిక్ష పరిశోధనలకు ఉన్న సంబంధాన్ని (ఆస్ట్రో బోటనీ) వివరిస్తూ భవిష్యత్తులో విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు . అంతరిక్ష విజ్ఞానం మరియు పరిశోధనల ప్రాముఖ్యతపై డాక్టర్ వాల్య విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు . నాసా వెళ్లాలని ఆకాంక్షించే విద్యార్థులకు వారి ప్రయోగాలకు ఉపయోగపడే ప్రత్యేక కిట్లను పంపిణీ చేశారు . నారాయణ పాఠశాల చొరవ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి అంతర్జాతీయ స్థాయి ప్రోగ్రామ్స్ దోహదపడతాయని పాఠశాల యాజమాన్యం తెలిపింది . ఈ కార్యక్రమంలో పాఠశాల ఆర్ ఐ క్రాంతి కుమార్ , ప్రిన్సిపాల్ రేఖ ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు .

# గుడిమళ్ళ నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా-ఆర్డర్





ఖమ్మం (సూర్య బ్యూరో):

ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా గుడిమళ్ళ గ్రామం లోని నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లను శుక్రవారం అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు పరిశీలించారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియ బందోబస్త్ పకడ్బందీగా నిర్వహించాలని, ఎన్నికల విధుల పట్ల పోలీస్ అధికారులు పూర్తి అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా కార్యాలయాల్లో నామినేషన్ స్వీకరణ ప్రక్రియను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# భారత జెర్సీ మీ లక్ష్యం కావాలి

– గాయాల్లేని క్రీడా ప్రయాణమే నిజమైన విజయం
– డా. ఎమ్ జీ వి ప్రవీణ్ కుమార్





ఖమ్మం, సూర్య ఎడ్యుకేషన్ న్యూస్....

భారత మహిళా క్రికెట్ జట్టులో మీ పేరు తప్పక ఉండాలన్న లక్ష్యంతో ముందుకు సాగాలని ప్రముఖ ఈఎన్‌టీ వైద్యులు డాక్టర్ ఎమ్ జీ వి ప్రవీణ్ కుమార్ మహిళా క్రికెటర్లకు పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్ & బి.జి.ఎన్.ఆర్ ప్రభుత్వ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన ఇందిరాగాంధీ 5వ జాతీయ స్థాయి సీనియర్ మహిళా టీ--20 క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్తరప్రదేశ్, విధర్భ తదితర రాష్ట్రాల మహిళా జట్లు పాల్గొన్నాయి.డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రాణం పెట్టి ఆడుతున్న మీ కృషి ఎప్పటికీ వృథా కాకూడదని, లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకుని క్రమశిక్షణతో సాధన చేస్తే భారత జట్టులో స్థానం సాధించడం ఖాయమని అన్నారు. విజయం ఎంత ముఖ్యమో ఆరోగ్యం అంతకంటే ముఖ్యమని పేర్కొంటూ, క్రీడల్లో గాయాలు కాకుండా జాగ్రత్తలు పాటిస్తూ క్రీడా మెలకువతో ఆడాలని సూచించారు. ప్రారంభానికి ముందు క్రీడాకారిణులను పరిచయం చేసుకుని వారిని ఉత్సాహపరుస్తూ పలు విలువైన సూచనలు చేశారు. అనంతరం డాక్టర్ ఎమ్ జీ వి ప్రవీణ్ కుమార్ బ్యాట్ పట్టి బ్యాటింగ్ చేసి క్రీడాకారిణుల్లో క్రీడాస్ఫూర్తిని నింపారు. జాతీయ స్థాయి మహిళా టోర్నమెంట్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తున్న ఖమ్మం క్రికెట్ అసోసియేషన్ కన్వీనర్ మహమ్మద్ మతిన్ కృషిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల మహిళా క్రికెట్ జట్ల సభ్యులు, క్రీడా నిర్వాహకులు, అధికారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# నంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై తిరుగుతున్న వాహనాలపై స్పెషల్ డ్రైవ్

ట్రాఫిక్ ఇన్స్పెక్టర్



ఖమ్మం (సూర్య బ్యూరో):

ద్విచక్ర వాహనాలకు నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. నగరంలో సరైన నంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ ద్వారా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. చైన్ స్నాచింగ్ వంటి నేరాలు పాల్పడి తప్పించుకునేందుకు నంబర్ ప్లేట్ లేకుండా తిరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో ముమ్మర తనిఖీ చెప్పటారు. సరైన నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ వద్ద వాహనదారులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించి, సరైన నెంబర్ ప్లేట్లు తెచ్చుకొని అమర్చిన వాహనాలకు వెసులుబాటు కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం నిర్లక్ష్యంగా రోడ్లపై వాహనాలు నిలపడం ద్వారానే జరుగుతున్నాయని, అదేవిధంగా మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని, రోడ్లపై తిరిగే వాహనాలకు తప్పనిసరిగా అన్ని ధ్రువీకరణ పత్రాలు ఉండాలని, ప్రతీ వాహనదారుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. పెండింగ్ ఛానళ్ల చెల్లించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పోలీసులు తీసుకుంటున్న ట్రాఫిక్ నిబంధనలకు ప్రజలు సహకరించాలని కోరారు.

# అమరవీరుల దినోత్సవం మరియు గాంధీ వర్ధంతి





ఖమ్మం, సూర్య ఎడ్యుకేషన్ న్యూస్....

జనవరి 30వ తేదీ జాతీయ అమరవీరుల దినోత్సవం మరియు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా త్రివేణి పాఠశాలలో ప్రిన్సిపల్ పి రాజేంద్రప్రసాద్ గారు గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ దేశం కోసం అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు నిత్యము స్మరించుకోవాలని వారి అడుగుజాడలలో నడవాలని ఆ విధముగా విద్యార్థులు దేశభక్తియుతులైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భగత్ సింగ్ చంద్రశేఖర్ ఆజాద్ అల్లూరి సీతారామరాజు జమలాపురం కేశవరావు మొదలైన దేశభక్తులు వారు వారి యొక్క జీవితాలను తృణప్రాయంగా దేశం కోసం వదిలివేసారని వారి అడుగుజాడల్లో నడుస్తూ మనము దేశభక్తులుగా ఎదగాలని సూచించారు.అదే విధంగా గాంధీజీ వర్ధంతి సందర్భంగా, గాంధీజీ అహింసా మార్గంలో స్వాతంత్రం ఎలా సంపాదించారో, క్విట్ ఇండియా ఉద్యమం ఎలా నడిపారు,అహింసా పరమో ధర్మః అనే నానుడి ఎలా పాటించారో వివరించారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ,పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి రహిత సమాజ నిర్మాణమే ధ్యేయం..

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-కుష్టు వ్యాధి మందులతో పూర్తిగా నయమవుతుంది
-కుష్టు వ్యాధిగ్రస్థులపై వివక్ష చూపొద్దు
-మహాత్మాగాంధీ మార్గదర్శకాలు పాటించడమే వారికిచ్చే ఘన నివాళి,-జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
కుష్టు వ్యాధి రహిత సమాజ నిర్మాణమే ధ్యేయంగా ప్రతిఒక్కరు తమవంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చేపట్టిన జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా మహాత్మా గాంధీ వర్ధంతి ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్, మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ మార్గదర్శనంలో నడవడమే ఆయానకిచ్చే ఘన నివాళి అన్నారు. మహాత్మా గాంధీ ని ఒక జర్నలిస్ట్ మీ జీవితం ద్వారా ఏం చెప్పదల్చుకున్నారు అని అడుగగా, నా జీవితమే ఒక సందేశమని మహాత్మా గాంధీ అన్నారని తెలిపారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని, వివక్షకు గురై ఎన్నో అవమానాలకు మహాత్మా గాంధీ గురయ్యారని అన్నారు. ఒక తెల్ల జాతీయుడు, మహాత్మా గాంధీ ని జాతి వివక్ష తో రైలు నుండి గెంటివేసినప్పుడు, సత్యానికి, న్యాయానికి మహాత్మా గాంధీ పోరాడారన్నారు. ఉప్పు సత్యాగ్రహం, దండి సత్యాగ్రహం లాంటి ఎన్నో ఉద్యమాలతో హింసకు తావులేకుండా, అహింసా మార్గంలో స్వాతంత్ర్యాన్ని సాధించారన్నారు. కుష్టు రోగులకు సమాజంలో వివక్ష, ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి, వారికి ఆరోగ్యం, సమాజంలో వివక్ష తొలగించే విధంగా సబర్మతి ఆశ్రమంలో మహాత్మా గాంధీ సేవాలందించారన్నారు. కుష్టు వ్యాధి ఎవరి తప్పు కాదని, బాధితు లను వివక్షకు గురిచేయవద్దని కలెక్టర్ అన్నారు. మందులతో పూర్తిగా నయమ య్యే జబ్బని, కుష్టు రోగులకు సహాయం గా నిలవాలని అన్నారు. కుష్టు వ్యాధికి పూర్తి ఉచితంగా చికిత్స అందిస్తున్నామని, 12 నెలలు మందులు వాడితే పూర్తిగా నయమవుతుందని తెలిపారు. కుష్టు వ్యాధి లక్షణాలు, మచ్చలు ఏర్పడినప్పుడే, వెంటనే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలన్నారు. జిల్లాలో గుర్తించిన 74 మంది కుష్టువ్యాది, గ్రస్థుల ఉచిత చికిత్స అందిస్తున్నామన్నారు. అనుమానిత ప్రతిఒక్కరికి పరీక్షలు చేయాలన్నారు. స్పర్శ కుష్టు వ్యాధి ప్రచార కార్యక్రమాన్ని 30 జనవరి నుండి 13 ఫిబ్రవరి వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ అన్నారు.కుష్టు రహిత సమాజ నిర్మాణం, వ్యాప్తిని అడ్డుకోవడం, వ్యాధిగ్రస్తులపై ఉన్న కళంకాన్ని తొలగించి, వారికి గౌరవప్రదమైన జీవనాన్ని అందించడమే లక్ష్యంగా వెళ్ళాలన్నారు. కుష్టు వ్యాధిపట్ల ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించాలన్నారు. గ్రామస్థాయిలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేయాలన్నారు. కార్యక్రమంలో కుష్టు వ్యాధి నిర్మూలనకై అధికారులు, సిబ్బందిచే వాగ్దానం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, అదనపు వైద్య ఆరోగ్య అధికారి డా. చందు నాయక్, ఉప జిల్లా వైద్య అధికారి డా. వేణు మనోహర్, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, వైద్యాధికారులు, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఈవో రజనీకుమారికి సన్మానం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**
నీలాద్రిశ్వర స్వామి దేవస్థానం ఈవో రజని కుమారిని బ్రమరాంబిక సేవా సమితి ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ గోదా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పెనుబల్లి మండలంలోని నీలాద్రిశ్వర స్వామి ఆలయంతో పాటు పాల్వంచలోని పెద్దమ్మ గుడి, కొత్తగూడెంలోని గణేష్ ఆలయాలకు ఎండోమెంట్ ఆఫీసర్గా ఆమె సేవలు అందిస్తున్నారు. ఆమె ఉత్తమ సేవలకు జిల్లాలో ఉత్తమ ఈవో అవార్డు ఎంపికై జనవరి 26న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదగా ఉత్తమ ఈవో అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం స్వామి వారి సన్నిధిలో సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు, ఆలయ అర్చకులు విజయ్ కుమార్,



భ్రమరాంబిక సేవా సమితి సభ్యులు కొత్తపల్లి కృష్ణయ్య, శివారెడ్డి, అరవపల్లి రమాదేవి, రాధిక, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించండి

## -విలేకరుల సమావేశంలో ఇల్లు కోల్పోయిన బాధితుడు



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
ఇటీవల ఖమ్మం నగరంలోని 28వ డివిజన్ ప్రకాష్ నగర్ లో 63 ఫీట్ల రోడ్డు విస్తరణ లో భాగంగా ప్రైవేట్ స్థలంలో 48 గజాల ఖాళీ స్థలం కొనుగోలు చేసి నిర్మించిన తన ఇల్లును అధికారులు కూల్చి వేసి తనకు అన్యాయం చేశారని,కూల్చిన ఇంటికి ప్రత్యామ్నాయం గా ప్రభుత్వం ఆదుకుని డబల్ బెడ్ రూం ఇల్లు కేటాయించాలని బాధితుడు చెరుకుపల్లి బాలు డిమాండ్ చేశారు.శుక్రవారం తన ఇంటి స్థలం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మున్సిపల్ ,రెవెన్యూ అధికారులు తప్పుడు సర్వే చేసి తన ఇల్లు పోయేందుకు కారణమయ్యారని బాధితుడు ఆరోపించారు.కూలి పని చేసుకుంటూ కూడా బెట్టుకున్న డబ్బుతో కొనుగోలు చేసిన స్థలం పోవడంతో,తనకు అన్యాయం జరిగిందని కన్నింటి పర్యంతం చెందారు.ప్రభుత్వం ఆదుకోకపోతే తన కుటుంబం రోడ్డున పడే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తంచేశారు.అద్దె ఇండ్లలో డబ్బు చెల్లించే ఆర్థిక స్థోమత తనకు లేదని అన్నారు.తనకు జరిగిన అన్యాయం పై సంబంధిత అధికారులు విచారణ చేసి తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు.

# అక్రమ ఇసుక రవాణాపై ముదిగొండ పోలీసుల మెరుపు దాడి

## -న్యూ లక్ష్మీపురం సమీపంలో ఇసుక ట్రాక్టర్ సీజ్ - కేసు నమోదు

**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-**
మండల పరిధిలోని ఉదయం 06:00 గంటల సమయంలో సాధారణ పెట్రోలింగ్‌లో భాగంగా న్యూ లక్ష్మీపురం సమీపంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ముదిగొండ పోలీసు సిబ్బంది, అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. గంధసిరి గ్రామానికి చెందిన పందిరి విజయరావుకు సంబంధించిన ఇసుక ట్రాక్టర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై ముదిగొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి గారి ఆదేశాల మేరకు ఎస్ఐ కృష్ణప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# మైనర్ బాలికపై దాడి యత్నం

## - చట్టం ముందు ఎవరూ తప్పించుకోలేరు: ముదిగొండ పోలీసులు

**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-**
ముదిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ గ్రామానికి చెందిన 20 ఏళ్ల యువకుడిని పోక్సో కేసులో పోలీసులు అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపారు. తేదీ 26.01.2026న ఈ కేసు నమోదు కాగా, నిందితుడిని ఈరోజు కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారు. పోలీసుల కథనం ప్రకారం, మైనర్ బాలిక కాలేజీ నుంచి ఇంటికి నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో నిందితుడు వెంటపడుతూ ఆమెను భయభ్రాంతులకు గురిచేస్తూ నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లే ప్రయత్నం చేశాడు. బాలిక చేయి పట్టుకుని బలవంతం చేయబోయిన ఘనమైన నేరంపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాలికలపై జరిగే నేరాల విషయంలో పోలీసుల వైఖరి అత్యంత కఠినంగా ఉంటుందని, ఇలాంటి అకృత్యాలకు పాల్పడే వారిని చట్టం ముందు నిలబెట్టడం ఖాయమని ముదిగొండ పోలీస్ ఇన్స్పెక్టర్ స్పష్టం చేశారు. సమాజంలో భయంలేని వాతావరణం కోసం పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని తెలిపారు.

# శ్రీ చైతన్య విద్యార్థులకు జాతీయస్థాయి బహుమతి

**సూర్య ప్రతినిధి ఖమ్మం**





స్థానిక మమతా హాస్పిటల్ రోడ్ లోని శ్రీ చైతన్య ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులకు ఇటీవల నిర్వహించిన సెకండ్ లెవెల్ నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ పరీక్ష లో దాదాపు 75 వేల రూపాయలు నగదు చెక్స్ రూపంలో సొంతం చేసుకున్నారు. ఇందులో ఆరుగురు విద్యార్థులు 2000 రూపాయలు చొప్పున బహుమతి పొందగా 63 మంది విద్యార్థులు వెయ్యి రూపాయలు చొప్పున గెలుపొందారు. తెలంగాణ శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ మేము ప్రవేశపెట్టిన ప్రవేశపెట్టిన సి.ఓ- ఐ.పి.ఎల్ ప్రోగ్రామ్ విద్యార్థులను అన్ని పోటీ పరీక్షలకు సంసిద్ధత చేస్తుంది అని పేర్కొన్నారు. ఈ విద్యాసంస్థ జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్ పరీక్షలకు పాఠశాల విద్య నుండే తర్ఫీదు యివ్వడం ప్రత్యేకత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీ.జీ.యం చేతన్ మాదుర్, కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపాల్ టీ. ఎల్. యన్. శర్మ, ఏడుకొండలు, వైస్ ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి, డీన్ కే.వి.ఆర్, ఐ.పీ.ఎల్ ఇన్చార్జిలు హరినాథ్ రెడ్డి, ఎం. ఎస్. ఎన్ లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో ఘనంగా గాంధీజీ వర్ధంతి వేడుకలు

**-జాతి పిత మహాత్మా గాంధీ కి నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ 78 వ వర్ధంతిని కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ శాసనమండలి మాజి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, టి పి సి సి ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి,ముఖ్య నాయకులు శ్రేణులతో కలిసి గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ, జాతిపిత మహాత్మా గాంధీ సత్యం, అహింస,సత్యాగ్రహం అనే విలువలతో ప్రపంచ వ్యాప్తంగా నైతిక రాజకీయానికి మార్గదర్శి అని , గాంధీ ఐడియాలజీ లేకుండా దేశం ఇంతటి ప్రశాంతతను పొందేది కాదని,మార్టిన్ లూథర్ కింగ్ అమెరికాలో నల్లజాతీయులు హక్కులు సాధించిన, నెల్సన్ మండేలా దక్షిణాఫ్రికాకు తెచ్చినా మాత్మని అహింసా మార్గమే వారు ఆదర్శంగా తీసుకున్నారని,గాంధీ లేకుండా దేశ స్వాతంత్ర్యం సిద్ధించి ఏడున్నర సంవత్సరములు గడిచాక గాంధీని హత్య చేసిన గాడ్సేని కీర్తిస్తూ కొందరు చేస్తున్న వ్యాఖ్యలు భారతజాతి నైతికత మీద దాడి చేయడమే అని అస్పృశ్యతకు వ్యతిరేకంగా గాంధీ పెద్ద యుద్ధం చేసిన మహానుబావుడని కొనియాడారు.అన్ని జాతులు మతాలు కలగలిసి సమైక్యంగా జీవించాలనే ఆకాంక్ష కోసం ఆయన చెల్లించిన మూల్యం-ప్రాణం,ప్రజాస్వామ్యంలో హింసను , హత్య చేసిన వారిని కీర్తించడం అంటే ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బ తీయడమే అని అన్నారు. మనం



అందరం గాంధీ చూపిన మార్గంలో పయనించడమే మనం వారికిచ్చే ఘన నివాళులని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు వాడేబోయిన నరసింహారావు, రాష్ట్ర యువజన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, జిల్లా కిసాన్ కాంగ్రెస్ కార్యదర్శి కొంటేముక్కల నాగేశ్వరరావు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోజెడ్ల సత్యనారాయణ,కిలారి అనిల్ కుమార్, దొడ్డా ప్రవీణ్, ఏలూరి రవికుమార్, బండి మాధవరావు,దోన్ వాన్ వెంకట్ రావు, ఫజల్,లింగాల రవికుమార్,విప్లవ కుమార్, బండి నాగేశ్వరరావు, తిరుమలశెట్టి జయప్రకాష్ నాయుడు, కోనేటి నారాయణ, వసీం,నూకారపు వేంకటేశ్వరరావు, పర్వత శ్రీనివాస్,బెజ్జం గంగాధర్,జాని,నల్లమోతు రవి,బచ్చలకూరి నాగరాజు, వీరయ్య గౌడ్,పర్వత శ్రీనివాస్,బబ్బూరి నరేందర్, మేరుగు రత్నారాజు,నారపోగు సుదర్శన్, రమణ ,యశ్వంత్ ,బిక్కసానిస్వరూప, మంగ బలుసు లక్ష్మి,చంద్రిక, సుగుణ,భవాని, నీలవేణి, దామా స్వరూప తదితర నాయకులు పాల్గొన్నారు.

# 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కట్ల సంతోష్



**వైరా సూర్య ఆర్సి :--**

వైరా మున్సిపాలిటీ తోమిదో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కట్ల సంతోష్ రెండు సెట్ల నామినేషన్ దాఖలు ఇవ్వడం జరిగింది. ఈ నామినేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్యదేవర శ్రీధర్, చెరుకూరి కిరణ్, మునగాల. పుల్లయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు మేదరమెట్ల పూర్ణచంద్రరావు, మందడపు వాసు, కొక్కిరేణి లింగయ్య, గుర్రం పూర్ణ, తదితరులు పాల్గొన్నారు

# 20 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన

## -ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు



**వైరా సూర్య ఆర్సి :--**

వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు నామినేషన్ దాఖలుచేశారు. వైరా వెటర్నరీ హాస్పిటల్ లోని రైతు శిక్షణ నామినేషన్ కేంద్రంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వరలక్ష్మి శ్యాం బాబు మాట్లాడుతూ .. ప్రజాసేవలో ఉండి అనేక సేవా కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మన వైరా మున్సిపాలిటీలో తమ వంతు కృషిచేసి ప్రజాసేవ చెయ్యాలని ఆలోచనతో ముందు అడుగు వేస్తున్నాను నా ప్రయత్నానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దలు ప్రముఖులు సంఘాలు, పార్టీలకు అతీతంగా అభివృద్ధి కోరుకునే ప్రజల అందరికీ తెలియజేస్తూ మీ అందరి సహకారం సపోర్టు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని మీరు నేను మన ప్రతి అడుగు ప్రజల కోసం మన ప్రాంత అభివృద్ధి కొరకు మన అందరి ప్రయత్నం కొరకు 20వ వార్డు కౌన్సిలర్ గా అవకాశం కల్పిస్తారని కోరుకుంటున్నాను అని వరలక్ష్మి శ్యాంబాబు అన్నారు.ఈ కార్యక్రమంలోపలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# స్నేహితుల నడుమ అంగరంగ వైభవంగా కొటికలపూడి కళ్యాణ్ కిషోర్ జన్మదిన వేడుకలు

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జనవరి 30 :**





పట్టణంలో స్నేహితుల నడుమ అంగరంగ వైభవంగా శుక్రవారం కొటికలపూడి కళ్యాణ్ కిషోర్ 41వ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు అనంతరం స్నేహితుల నడుమ బారీ కేక్ ను కట్ చేసి స్వీట్స్ మిఠాయిలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో స్నేహితులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గుదిమళ్ళ నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**





ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా గుదిమళ్ళ గ్రామం లోని నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను శుక్రవారం అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు పరిశీలించారు.మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియ బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలని, ఎన్నికల విధుల పట్ల పోలీస్ అధికారులు పూర్తి అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ఈ సందర్భంగా కార్యాలయాల్లో నామినేషన్ స్వీకరణ ప్రక్రియను అధికారులను అడిగి తెలుసుకున్నారు.
ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# ఒకటవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మోరు శ్రీకాంత్ నామినేషన్ దాఖలు చేశారు

**వైరా సూర్య ఆర్సి :--**





వైరా మున్సిపాలిటీ 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మోరు శ్రీకాంత్లినామినేషన్ దాఖలు చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ర్యాలీ గా వెళ్ళి నామినేషన్ దాఖలు చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో వైరా టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరంశెట్టి సీతారాములు1వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుడిగి వెంకన్న,ఉపాధ్యక్షులు దురిశెట్టి నరసింహరావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కురిసేటి నడిపి,దుగ్గిరాల జాకోబ్,ముత్యాల కోటి,దుగ్గిరాల బాలస్వామి,కుదురుపాక శ్రీహరి,పుల్లూరి మహేష్,మోరు ప్రభాకర్,దుగ్గిరాల మహేశ్,కోపేల రిషి,కడారి లవ్ కుమార్, పాల్గొన్నారు.

# చివరి రోజు మున్సిపాలిటీలో హోరాహోరీగా నామినేషన్లు

- మున్సిపాలిటీ పీఠం కోసం కాంగ్రెస్, బిఆర్ఎస్ ల పోటాపోటీ
- భారీ ప్రదర్శనతో నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్, బిఆర్ఎస్ శ్రేణులు











ఇల్లందు సూర్య ఆర్సి (మేజర్ న్యూస్)–
ఇల్లందు మున్సిపాలిటీకి జరగనున్న నూతన పాలకవర్గ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ శుక్రవారం నాడు చివరి రోజు కావడంతో కాంగ్రెస్, టీఆర్ఎస్ శ్రేణులు భారీ ఎత్తున పట్టణంలో ప్రదర్శన నిర్వహించి నామినేషన్లను దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయం నుండి 24 వార్డులకు ఎంపికైన కౌన్సిలర్ అభ్యర్థులు, కార్యకర్తలు, నాయకులు, పెద్ద ఎత్తున పట్టణంలో ర్యాలీ ర్యాలీతో వెళ్లి మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా గోవింద్ సెంటర్లో జరిగిన ప్రచార సభలో ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కి ఇంతటి ఆదరణ లభించింది అంటే కేవలం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలేనని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అహర్నిశలు కష్టపడుతున్నారని అన్నారు. ఇల్లందు అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని, ఇల్లందు మున్సిపాలిటీఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి వచ్చిన మాజీ కౌన్సిలర్ కొండపల్లి సరిత గణేష్ దంపతులను పార్టీ కండకప్పి ఆహ్వానించారు. పట్టణ ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వం చేయూతతో అభివృద్ధి చేసే ప్రతి వ్యక్తికి పార్టీలో చోటు ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొండపల్లి సరిత మాట్లాడుతూ తనను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు , ఏఐసిసి నేషనల్ కోఆర్డినేటర్ ఎండి కాజా గౌస్ మొయినుద్దీన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ కార్యదర్శి ఎండి ఇబ్రహీం లక కృతజ్ఞతలు తెలిపారు. ఇకనుంచి ఎమ్మెల్యే కోరం కనకయ్య సారధ్యంలో పనిచేస్తానని సరిత అన్నారు.

**– మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ ఆధ్వర్యంలో**

ఇల్లందు మాజీ శాసన సభ్యురాలు బానోతు హరిప్రియ హరి సింగ్ నాయక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు ఇల్లందు పట్టణంలో భారీ ప్రదర్శనగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక పాత బస్టాండ్ లో జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే హరిప్రియ నర్సింగ్ నాయక్, ఎన్నికల ఇన్చార్జి ఆర్జెడి కృష్ణ మాట్లాడుతూ ఇల్లందు పట్టణ అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే జరిగిందని అన్నారు. ఇల్లందు మండల ప్రజల చిరకాల స్వప్నమైన ఆర్టీసీ బస్ డిపోను టిఆర్ఎస్ ప్రభుత్వమే తీసుకొచ్చిందని, బుగ్గ వాగు ప్రక్షాళన,వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం, వార్డుల్లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, సెంట్రల్ లైటింగ్ లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని అన్నారు. కెసిఆర్, కేటీఆర్ ఇల్లందు పట్టణానికి కోట్లాది రూపాయలను నిధులను ఇచ్చి అభివృద్ధి చేసిన విషయం ప్రజలకు తెలుసునని, ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ ఇల్లందు పట్టణ అధ్యక్షులు ఎండి జబ్బర్ అధ్యక్షత వహించగా ఇల్లందు వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ హరి సింగ్ నాయక్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సంయుక్త కార్యదర్శి ఎస్ రంగనాథ్,సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, టేకులపల్లి టిఆర్ఎస్ నాయకులు దల్ సింగ్, సురేందర్, ఇల్లందు మండల అధ్యక్షులు శీలం రమేష్, హరికృష్ణ యాదవ్,మాజీ కౌన్సిలర్లు జెకె శ్రీను, ఎలమందల వీణ, తోట లలితా శారద, మాజీ అధ్యక్షులు యలమద్ది రవి, రేణుక, ధనలక్ష్మి, నారాయణమ్మ, రామ్ లాల్, గిన్నారపు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

**– బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ ఆశావాహులు**

ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ ను ఆశించి పరాభవం చెందిన ఆశవాహులు పింగళి నరేష్, సిరిమల్లె రాజు, వినోద, ఆర్మీ రవి తో పాటు మరో ఇద్దరిని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ హరి సింగ్ నాయక్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అదేవిధంగా సిపిఎం పార్టీ బి ఆర్ ఎస్ కు మద్దతు తెలుపుతున్నట్లు ఆ పార్టీ నాయకులు నబి తెలిపారు..

# ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు...



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–నవభారత నిర్మాణానికి గాంధీ మహాత్ముడి బోధనలే మార్గదర్శినియమని ఉప సర్పంచ్ మారగాని అశోక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పఠాన్ యూనిస్ ఖాన్, ఆర్యవైశ్యుల అధ్యక్షులు దోసపాటి శంకర్రావు, వనమా శ్రీనివాసరావు, వేముల నగేష్, దారా ప్రదీప్, వేముల రాకేష్, నాయకులు చల్లా రమేష్, లాకావత్ వెంకటేశ్వరరావు, గంధం పుల్లారావు, దారావత్ శ్రీను, పలగాని నరసింహారావు , తదితరులు పాల్గొన్నారు.

# తల మీదే - రక్షణ మీదే

**–హెల్మెట్ ధారణ - ప్రాణ రక్షణ..**

**- సంగం వెంకట పుల్లయ్య మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్**

**- ఆర్ టి ఏ భద్రాచలం**

భద్రాచలం ఆర్ సి సూర్యా (మేజర్ న్యూస్):-- “తల మీదే -- రక్షణ మీదే” అనే సత్యాన్ని ప్రతి ద్విచక్ర వాహన చోదకుడు గుర్తించి, తప్పనిసరిగా హెల్మెట్ ధరించి తన విలువైన ప్రాణాన్ని కాపాడుకోవాలని సంగం వెంకట పుల్లయ్య మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కోరారు. శుక్రవారం నాడు భద్రాచలం రవాణా శాఖ యూనిట్ కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ వెంకట పుల్లయ్య, అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ బి రాజశేఖర్ రెడ్డి మరియు సిబ్బంది కార్యాలయంకు వచ్చిన వారి హెల్మెట్లకు నన్ను ధరించి నిన్ను రక్షిస్తా అనే నినాదం గల రేడియం స్టిక్కర్లను అంటించి, హెల్మెట్ ప్రాధాన్యతను వివరించారు.

ఈ సందర్భంగా వెంకట పుల్లయ్య మాట్లాడుతూ, ప్రతి ద్విచక్ర వాహన చోదకుడు నాణ్యమైన హెల్మెట్‌ను తలకు సరిగ్గా ధరించి, మెడ వద్ద బెల్ట్ క్లిప్‌ను సరైన విధంగా పెట్టుకొని ప్రయాణం చేయాలని సూచించారు. హెల్మెట్‌ను సక్రమంగా ధరిస్తే, రోడ్డు ప్రమాదం జరిగిన సందర్భంలో కూడా తలకు తీవ్రమైన గాయాలు తగలకుండా ప్రాణాలను కాపాడుకోవచ్చని వివరించారు.మనము జీవించి ఉంటేనే మన కుటుంబానికి మనం రక్షణగా నిలబడగలమని, అందువల్ల హెల్మెట్ ధారణను ఒక అలవాటుగా మార్చుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడిపై ఉందని తెలిపారు. అలాగే మన కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులకు కూడా హెల్మెట్ ప్రాధాన్యతను వివరించి, వారిని ఈ అలవాటుకు ప్రోత్సహించాలని కోరారు.“తల మీదే -- రక్షణ మీదే ; హెల్మెట్ ధారణ -- ప్రాణ రక్షణ” అనే సత్యాన్ని ప్రతి ఒక్కరూ ఎప్పటికీ మర్చిపోవద్దని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.అదేవిధంగా సెల్‌ఫోన్ ఉపయోగించి డ్రైవింగ్ చేయడం, మద్యం మత్తులో, నిద్ర మత్తులో, అతి వేగంతో వాహనాలు నడపడం ప్రమాదకరమని తెలిపారు. రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించి, రోడ్డు ప్రమాదాలను అరికట్టి తమతో పాటు ఇతర రోడ్డు వినియోగదారుల విలువైన ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బి. రాజశేఖరరెడ్డి, ఏ ఎమ్ వి ఐ, కానిస్టేబుల్ ఎన్. శివయ్య, సిబ్బంది భీముడుతో పాటు కార్యాలయంలో వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.



# గిరిజన సంక్షేమ వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేసిన పిఓ







గుండాల, సూర్య (మేజర్ న్యూస్).– గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల, గురుకులాలు, ఈఎంఆర్ఎస్, వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు మంచి వసతి సమయానుకూలంగా మెనూ ప్రకారము భోజనము అందించడమే కాక అన్ని కాలాలలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం గుండాల మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించి ఈఎంఆర్ఎస్, గురుకుల కళాశాల, గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాల, బాలుర వసతి గృహాన్ని, మామ కన్నులోని ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించి కళాశాల పరిసరాలు, పాఠశాలల్లోని తరగతి గదులు స్టోర్ రూమ్ లు పరిశీలించి, విద్యార్థినీ విద్యార్థులకు అందుచున్న వసతి సౌకర్యాల గురించి ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులతో కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున విద్యార్థిని విద్యార్థులను ఎవరిని ఇండ్లకు పంపకూడదని, ఉపాధ్యాయులు ఎవరు సెలవులు పెట్టకూడదని అన్నారు. రాత్రిపూట స్టడీ అవర్స్ జరుగుతూ ఉండాలని, సబ్జెక్టులలో వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు కొన్ని సూచనలు ఇస్తూ పరీక్షలు దగ్గర పడుతున్నందున తప్పనిసరిగా విద్యార్థులు బాగా చదవాలని, సబ్జెక్టులలో ఏమైనా సందేహాలు ఉంటే సంబంధిత ఉపాధ్యాయులకు తెలియజేసి నివృత్తి చేసుకోవాలని అన్నారు. ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ సక్రమంగా జరగాలని అన్నారు. పిల్లలు ఎవరు ఇండ్లకు వెళ్లకుండా చూడాలని, డ్రాప్ అవుట్ పిల్లలు ఉంటే వెంటనే వారిని తీసుకొని రావాలని అన్నారు. ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం అందించాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించి ఎక్కువ శాతం పిల్లలతోటే గడపాలని అన్నారు. ఇంటర్మీడియట్ చదివే పిల్లలు జీవితంలో ఒక గోల్ ఎంచుకొని తప్పనిసరిగా కెరీర్ గైడెన్స్ కు సంబంధించిన అంశాలను దృష్టిలో పెట్టుకొని దానికి తగ్గట్టు ప్రిపేర్ కావాలని, సంబంధిత ఉపాధ్యాయులు లెక్చరర్లు ప్రతిరోజు పిల్లలకు 10వ తరగతి పరీక్షలకు సన్నద్ధం చేస్తూ, కెరీర్ గైడెన్స్ కు సంబంధించిన అంశాలు కూడా వారికి అవగాహన కల్పిస్తూ ఉండాలని, ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విద్యార్థుల యొక్క చదువు సక్రమంగా జరిగేలా చూడాలని,విద్యార్థుల యొక్క భవిష్యత్తు పదవ తరగతి ఉత్తీర్ణులు అయితేనే వారు అనుకున్నది సాధించడానికి మార్గం సులభం అవుతుందని, అ దిశగా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకుంటూ వారికి సబ్జెక్టులపై భయం పోగొట్టి పదో తరగతి పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులు అయ్యేలా చూడాలని, అలాగే ఇంటర్మీడియట్ చదివే విద్యార్థిని విద్యార్థులు నీట్, ఎంసెట్, ఐఐటి, ట్రిబుల్ ఐటీ, కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేర్ కావాలని, ఎవరైనా విద్యార్థినీ విద్యార్థులు మీకు నచ్చిన క్రీడలలో తర్ఫీదు తీసుకొని అంతర్జాతీయ క్రీడలలో పాల్గొని పథకాలు సాధించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, హెచ్ఎంలు, వార్డెన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ జి. వీరేంద్ర చౌదరి కి 'రవీంద్రనాథ్ ఠాగూర్ నేషనల్ డైరెక్టర్స్ అవార్డు-2026' ప్రదానం




లక్ష్మీదేవిపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ ) –విద్యా రంగంలో విశేష కృషి చేస్తున్న త్రివేణి టాలెంట్ స్కూల్స్ డైరెక్టర్ డాక్టర్ జి. వీరేంద్ర చౌదరి ని అత్యున్నత పురస్కారం వరించింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ధృవీకరించిన,ఈయూ మీడియా ఆధ్వర్యంలో బెంగళూరు లో నిర్వహించిన 'ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ కాంక్లేవ్'లో ఆయనకు "రవీంద్రనాథ్ ఠాగూర్ నేషనల్ డైరెక్టర్స్ అవార్డు–2026" అందజేసారు. విద్యాబోధనలో వినూత్న పంథాను అనుసరిస్తూ, విద్యార్థుల సమగ్ర వికాసానికి (హోలిస్టిక్ లెర్నింగ్ ) త్రివేణి విద్యా సంస్థలు చేస్తున్న కృషిని గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేశారు. త్రివేణి టాలెంట్ స్కూల్స్ ద్వారా ఐ ఐ టి , నీట్ ఫౌండేషన్ కోర్సులలో నాణ్యమైన విద్యను అందిస్తూ, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నారు. "యువతను కేవలం చదువులో మాత్రమే కాకుండా, క్రమశిక్షణ , నైపుణ్యాలతో కూడిన పౌరులుగా తీర్చిదిద్దడమే త్రివేణి విద్యా సంస్థల లక్ష్యం" అని ఈ అవార్డు అందుకున్న సందర్భంగా డాక్టర్ వీరేంద్ర చౌదరి తెలిపారు.?ఈ గౌరవప్రదమైన అవార్డు దక్కడం పట్ల త్రివేణి పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ,తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ డైరెక్టర్ డాక్టర్ జి. వీరేంద్ర చౌదరికి అభినందనలు తెలియజేశారు.

## అధికారం కోసం కాదు... ప్రజా సేవ కోసం!

**–59వ డివిజన్ అభ్యర్థిగా ఎండీ. హుస్సేన్ ఖాన్ నామినేషన్ దాఖలు**



కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )– కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందడి మొదలైంది. 59వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థిగా స్థానిక యువకుడు ఎండీ. హుస్సేన్ ఖాన్ శుక్రవారం తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు కీలక విషయాలను పంచుకున్నారు..గత రెండు దశాబ్దాలుగా కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా ప్రజా సేవలో ఉన్నానని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా విద్యార్థులకు ఉపకార వేతనాలు అందేలా చూడటంలోనూ,యువతకు ఉపాధి మార్గాలు చూపడంలోనూ నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే డివిజన్ ప్రజలు తనను గెలిపిస్తే, నిత్యం ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి అహర్నిశలు శ్రమిస్తానని హామీ ఇచ్చారు. తమ డివిజన్ అభివృద్ధి కోసం, ప్రజా సంక్షేమం కోసం పాటుపడే తనను ఆశీర్వదించి గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా ఓటర్లను అభ్యర్థించారు.

## తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలు విజయవంతంగా ముగింపు



కొత్తగూడెం సూర్య( మేజర్ న్యూస్)=తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ పరిధిలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. ఈ ఎన్నికలు పోలింగ్ ఆఫీసర్ లక్కినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో శాంతియుతంగా, క్రమశిక్షణతో నిర్వహించబడ్డాయి..మొత్తం 326 మంది ఓటర్లు ఉండగా, అందులో సుమారు 288 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, అత్యంత పద్ధతిగా, శాంతియుత వాతావరణంలో ఓటింగ్ ప్రక్రియ సాగింది. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను సక్రమంగా సీల్ చేసి, భద్రతా ఏర్పాట్ల మధ్య బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ హైదరాబాద్ కు పంపించడం జరిగింది. ఈ ఎన్నికల నిర్వహణలో ఎన్నికల అధికారికి సీనియర్ న్యాయవాది ఎర్రపాటి కృష్ణ, న్యాయవాదులు ధారావత్ రాధాకృష్ణ మరియు హర్షిత సహకరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ సభ్యుల సహకారంతో ఈ ఎన్నికలు విజయవంతంగా ముగిసినట్లు పోలింగ్ ఆఫీసర్ తెలిపారు.

## 22వ వార్డు అభ్యర్థిగా సీనియర్ జర్నలిస్ట్ కొర్లపాటి శివ కిరణ్ నామినేషన్



ఇల్లందు సూర్య ఆర్సీ (మేజర్ న్యూస్) –ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో 22వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా సీనియర్ జర్నలిస్ట్ కొర్లపాటి శివ కిరణ్ నామినేషన్ దాఖలు చేశారు. వార్డులోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను పోటీ చేయడం జరుగుతుందని, వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కొర్లపాటి కోరారు. శుక్రవారం తాను 22వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగిందని, వార్డు ప్రజలు తనకు ఓట్లు వేసి గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. గతంలో తాను పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడం జరిగిందని, వార్డు ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా తన కష్టంలో భావించి వారికి అండగా నిలిచానని పేర్కొన్నారు. వార్డు ప్రజలు ఆలోచించి వారి పక్షాన నిలిచే తనను గెలిపించాలని అభ్యర్థించారు.

## త్రివేణి స్కూల్లో మహాత్మా గాంధీ వర్ధంతి నివాళులు

లక్ష్మీదేవిపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ ) – త్రివేణి స్కూల్లో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థులు, ఉపాధ్యాయులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి స్కూల్ డైరెక్టర్ శ్రీ జి. జగదీశ్ గారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం, సత్యం, క్రమశిక్షణ విలువలు నేటి విద్యార్థులు జీవితంలో అనుసరించాలని సూచించారు. గాంధీజీ సిద్ధాంతాలు దేశ అభివృద్ధికి మార్గదర్శకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సి.ఆర్.ఓ మురళీకృష్ణ, ప్రిన్సిపల్స్ శ్రీనివాస్ సింగ్, మూర్తి, నేతాజీ వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. గాంధీజీ జీవిత చరిత్ర, త్యాగాలను గుర్తుచేసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.



# కారేపల్లి ఎక్స్ రోడ్లో లారీ ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు

**- ప్రమాదం జరిగిన వ్యక్తి పరిస్థితి విషమం, ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**





సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణిటకారేపల్లి జనవరి30ఈ సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి ఎక్స్ రోడ్లో ద్విచక్ర వాహనంపై వేగంగా వస్తూ లారీ వస్తున్న విషయం గమనించకుండా లారీని ఢీకొట్టడంతో యువకుడికి తీవ్ర గాయాలు అయిన ఘటన శుక్రవారం మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ లో చోటుచేసుకుంది.వివరాలు ఇలా ఉన్నాయి కామేపల్లి మండల పరిధిలోని జోగ్గూడెంలో పోస్టుమాస్టర్ గా పనిచేస్తున్న వారణాసి ప్రవీణ్ కుమార్ విధులలో భాగంగా ఉత్తరాలను క్రాస్ రోడ్డులో బట్వాడా చేసేందుకు ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో క్రాస్ రోడ్ మూలమలుపు తిరుగుతుండగా ఖమ్మం నుండి సింగరేణి గ్రామానికి వెళుతున్న లారీని ఢీకొట్టగా కింద పడగా తీవ్ర గాయాలయ్యాయి.తలకు తీవ్ర గాయాలు కాగా కారేపల్లి ఎస్సై బైరు గోపి వెంటనే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని పోలీసు వాహనంలో తీవ్రంగా గాయపడిన ప్రవీణ్ ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.తీవ్రంగా గాయపడిన వారణాసి ప్రవీణ్ కుమార్ ఆంధ్రప్రదేశ్లోని విజయనగరం జిల్లా చీపురుపల్లి మండల వాసి. కాగా పోస్టల్ శాఖలో నాలుగు నెలల క్రితమే పోస్టుమాస్టర్ గా ఉద్యోగం పొంది కామేపల్లి మండల పరిధిలోని జోగ్గూడెం గ్రామంలో విధులు నిర్వర్తిస్తున్నాడు.

# సీఎం కప్ మూడు రోజుల ఆటలు పోటీలను అధికారులు ఘనంగా ప్రారంభించిన.. అధికారులు







సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణిటకారేపల్లి జనవరి 30ఈ మండల కేంద్రంలోని వివిధ పాఠ శాలల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులు ఈ ఆటలు పోటీలలో పాల్గొం టున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన శుక్రవారం ముఖ్యమంత్రి కప్పు 2026 మండల స్థాయి ఆటల పోటీలు శు క్రవారం 30.01.2026న సింగరేణి మండలంలో ఘనంగా ప్రారంభించారు. సింగరేణి మండల విద్యాశాఖ అధికారి అధ్యక్షతన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కారేపల్లిలో గేమ్స్ కన్వీనర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ మండల స్థాయి పోటీలు రేపు అనగా 31.01. 2026 న కూడా జరుగుతాయి. ఈ కార్యక్రమంకి చీఫ్ గెస్ట్ గా ఎమ్మార్వో,కారేపల్లి ఎస్సై హై స్కూల్ హెచ్ఎం, కేజీబీవీ సింగరేణి పాఠశాల ఎస్ ఓ,జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ పీడీలు,పి ఈ టి లు,క్యూ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు అదేవిధంగా,వివిధ గ్రామాల నుండి సుమారు 200 మంది క్రీడాకారులు హాజరయ్యారు.

# 5వ వార్డు ఊపందుకున్న ప్రజల్లో ఎలక్షన్స్ జోరు

**-కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం**

**- కాంగ్రెస్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి**

**-అభ్యర్థి బానోత్ నాగేంద్రప్రసాద్**





ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, అఖిలపక్ష పార్టీల మద్దతుతో 5వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన బానోత్ నాగేంద్ర పసాద్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ 5వ వార్డు అభ్యర్థి బానోత్ ప్రసాద్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు శుక్రవారం 5వ వార్డులో లో భారీ ర్యాలీ నిర్వహి ంచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోత్ ప్రసాద్ నీ బలపరిచిన కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుతూ అభివృద్ధిలో పోటీపడి వార్డున్ని అభివృద్ధి చేసుకుందామని, సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూస్తామని ఒక్కసారి కౌన్సిలర్ అవకాశం కల్పిస్తే అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. భారీ ర్యాలీ ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. వార్డులో సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణ, నిరంతర విద్యుత్ సరఫరా పై ప్రత్యేక దృష్టి, వీధి దీపాలు, ప్రజా ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి, ఉచిత ఆరోగ్య శిబిరాలు, ప్రభుత్వ విద్య పై ప్రత్యేక దృష్టి, పాఠశాలల అభివృద్ధి చేయడం, పాఠశాలలో చదివి విద్యార్థులకు నగదు పారితోషకాలు, అంగన్వాడీల అభివృద్ధి, మహిళల శ్రేయస్సు కోసం ప్రత్యేక చర్యలు, శాంతి భద్రతల కమిటీలు ఏర్పాటు, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి, పాలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర గృహ నిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో గ్రామానికి అవసరమైన నిధులు తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. తమ బిడ్డగా, విద్యావంతులుగా, ఒక సేవకులుగా అవకాశం కల్పించాలని అందరికీ అందుబాటులో ఉంటూ విస్వార్ధ సేవ చేస్తామన్నారు. వార్డు ప్రజల ఆశీస్సులు యువత సహకారాన్ని అందించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ శ్రీను, రవి , మూడు శ్రీను, లాల్ సింగ్, కిషోర్,నరసింహారావు , లక్ష్మి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 350 మందికి అన్నదానం

**- లైన్స్ క్లబ్ సేవలకు అభినందనలు.**



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించేదిలో భాగంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో చేపట్టిన " చీఫ్ మినిస్టర్స్ కప్ " క్రీడల పోటీలు శుక్రవారం స్థానిక ప్రభుత్వ బాలుర కళాశాలలో ప్రారంభమయ్యాయి. సత్తుపల్లి పట్టణ స్థాయి పోటీలకు వివిధ పాఠశాలలు, కళాశాలల నుంచి 3 వందల మంది విద్యార్థులు హాజరయ్యారు.వారికి సత్తుపల్లి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సత్తుపల్లి లైన్స్ క్లబ్ అధ్యక్షులు గోగడ రవికుమార్, మందపాటి ప్రభాకర్ రెడ్డి, ప్రోగ్రాం చైర్మన్ పసుపులేటి నాగేశ్వరరావు, క్లబ్ బాధ్యులు గంద్ర సోమిరెడ్డి , ఎం. ఎస్ .ఎన్. వి. రమణ, ఎస్ .కె. వలి, మిద్దె శ్రీను, సలీం తదితరులు విద్యార్థులకు సేవలు అందించారు. ఆకలిగా ఉన్నవారికి అవసరమైనప్పుడల్లా లేనప్పుడు అన్నదానం చేస్తున్న లైన్స్ క్లబ్ అధ్యక్షులు గోగడ రవికుమార్ సేవలను ఈ సందర్భంగా సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ , సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావు, బాలికల ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ నాగేశ్వరరావు ఈ క్రీడల నిర్వాహకులు అభినందించారు.

# కేసీఆర్కి ఫోన్ ట్యాపింగ్ కేసు పేరిట సిట్ నోటీసులు ఇవ్వడం అత్యంత దుర్మార్గమైన

**-కక్షసాధింపు చర్య రాజకీయానికి నిదర్శనము. లాకావత్ లక్ష్మణ్**



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణిటకారేపల్లి జనవరి 30ఈమండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మాజీ దిశా కమిటీ మెంబర్ లకావత్ లక్ష్మణ్ మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమ శిఖరం,తెలంగాణ రాష్ట్ర స్వాప్నికుడు,సాధకుడు కేసీఆర్ గారికి ఫోన్ ట్యాపింగ్ కేసు పేరిట సిట్ నోటీసులు ఇవ్వడం అత్యంత దుర్మార్గమైన, కక్షసాధింపు రాజకీయానికి నిదర్శనము.తెలంగాణకు ప్రతిరూపం కేసీఆర్..కేసీఆర్ కి నోటీసులు ఇవ్వడం అంటే యావత్ తెలంగాణ సమాజానికే నోటీసులు ఇచ్చినట్టేనని ఆయన స్పష్టం చేశారు. ఉద్యమ నాయకుడిగా, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి పథంలో నడిపిన నాయకుడిపై ఇలాంటి చర్యలు తీసుకోవడం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవడమే అన్నారు.రేవంత్ రెడ్డిలో తీవ్రఅభద్రతాభావం పెరిగిపోయిందని,తన ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో కప్పిపుచ్చుకునేందు సిట్లు,కమిషన్ల పేరుతో డైవర్షన్ పాలిటిక్స్కు తెరలేపుతున్నారని మండిపడ్డారు.మున్సిపల్ ఎన్నికల వేళ ప్రజలను కన్ఫ్యూజ్ చేయాలన్న దురుద్దేశంతోనే ఈ నోటీసుల డ్రామా చేస్తున్నారు.తెలంగాణ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాదు కానీ.. పూటకో డైవర్షన్ డ్రామాలు చేస్తూ రేవంత్ రెడ్డి కాలం గడుపుతున్నాడు.రేవంత్ రెడ్డి అవివేకపూరిత,పిల్ల చేష్టలతో కూడిన పాలనలో ప్రభుత్వ సంస్థలు స్వతంత్రత కోల్పోయి కేవలం కీలుబొమ్మలుగా మారాయి.తెలంగాణ చరిత్రను లిఖించిన నాయకుడు, రాష్ట్రాన్ని సాధించి దేశానికి ఆదర్శంగా నిలిపిన కేసీఆర్ గారి వ్యక్తిత్వానికి, ప్రతిష్టకు రేవంత్ రెడ్డి పిల్ల చేష్టలతో మలినం అంటించడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. ఇలాంటి కక్షసాధింపు చర్యలు చివరికి ఆయనే ప్రజల్లో నవ్వులపాలు అవుతారూ.అని చెప్పడం జరిగింది

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**– కౌన్సిలర్ అభ్యర్థులు పెద్ద బోయిన లక్ష్మీనరసింహారావు ,కృష్ణం శెట్టి లక్ష్మి**





**కల్లూరు జనవరి30(సూర్య న్యూస్)**

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిపించాలని కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో 10, 11 వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ అభ్యర్థులు పెద్దబోయన లక్ష్మీ నరసింహారావు, కిష్టంశెట్టి లక్ష్మి ఏడుకొండలు అన్నారు. శుక్రవారం పుల్లయ్య బంజర గ్రామంలో పెద్దబోయిన లక్ష్మీ నరసింహారావు నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో 10వ వార్డు కౌన్సిలర్ గా పెద్దబోయన లక్ష్మీ నరసింహారావు పోటీ చేయడం జరుగుతుందని తెలిపారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల మీదనే దృష్టి కేంద్రీకరించి వారి క్షేమాభివృద్ధి కొరకు పనిచేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా వారి పక్షాన నిలబడి వారిని ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా లక్షల రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలు పుల్లయ్యబంజర, లోకారం గ్రామాల్లో చేశాయని ఇంకా ముందున్న కాలములో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాల కాలంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని వారు ఆరోపించారు. అధికార పార్టీలో ఉన్న మేము ఏనాడు గ్రామాల్లో కేసులు పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టలేదని అన్నారు. కేసులు పెట్టి ఇబ్బంది పెట్టే పరిస్థితి మా పాలసీ కాదని, మంచి చేయడమే తప్ప చెడు చేయడం అనేది లేదని అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు క్రిష్టశీ శెట్టి ఏడుకొండలు మాట్లా డుతూ 11 వ వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా నా సతీమణి కృష్ణ శీశెట్టి లక్ష్మి నామినేషన్ దాఖ లు చేయడం జరిగింది తెలిపారు. ఎన్నో ఏళ్లకు కాంగ్రెస్ పార్టీని నమ్ముకుం టూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని ఈరోజు ఈ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బతికి ఉందంటే మేము చేసిన కష్టమేనని అన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చిన పార్టీని వీడకుండా పార్టీనే నమ్ముకుని పనిచేసామని తెలిపారు. మా కష్టాన్ని గుర్తించి కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్, మా ప్రియతమ నాయకులు రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాకు కౌన్సిలర్ అభ్యర్థులుగా సీట్లు కేటాయించడం పై కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు మా నాయక త్వాన్ని బలపరిచి 10 వార్డు కౌన్సిలర్ పెద్దబోయిన లక్ష్మీనరసింహారావు ను,11 వార్డు కౌన్సిలర్ కిష్టంశెట్టి లక్ష్మీ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాడిశెట్టి శ్రీనివాసరావు,శివాలయ ఆలయ కమిటీ చైర్మన్ మాడిశెట్టి వెంకటేష్,బందెల రాధాకృష్ణ మూర్తి బుర్రి కనకయ్య, రంగు లక్ష్మణరావు, జక్కు కృష్ణయ్య, తండు రాములు, రచబంటి శ్రీనివాసరావు(యై ఎస్), బుర్రి వీరయ్య, వెంకట్,కుటుంబరావు,శివ తరితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు నగదు వితరణ

**– భాగం సేవా ఫౌండేషన్ కు ఎస్సై అభినందన**



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

మండల పరిధిలోని గోవిందాపురం ఎ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు, ఎన్ఆర్ఐ భాగం రాకేష్ రూ. 10 వేల నగదును శుక్రవారం వితరణ గావించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బోనకల్ ఎస్ఐ పొదిల వెంకన్న చేతుల మీదుగా విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై పొదిల వెంకన్న మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులతో కూడిన నాణ్యమైన విద్యాబోధన అందుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. సేవాభావంతో భాగం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్న భాగం రాకేష్ ను అభినందించారు. భాగం రాకేష్ స్ఫూర్తితో నేటి యువత ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇస్రం రం కరుణ, భాగం రాధాకృష్ణమూర్తి, భాగం పాపారావు, భాగం నాగేశ్వరరావు, భాగం శ్రీను, కావూరి వెంకటరావు, గుండపనేని రాజేంద్ర ప్రసాద్, వడ్డెబోయిన సతీష్, దారా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# యాప్ ద్వారా రైతులకు సులభంగా ఎరువులు...డి ఎ ఓ పుల్లయ్య



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

కొత్తగా వచ్చిన యాప్ ద్వారా రైతులకు సులభంగా యూరియా దొరుకుతుందని డి ఎ ఓ పుల్లయ్య అన్నారు.రైతులు ఇబ్బందులు పడకుండా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా యాప్ ద్వారా బుక్ చేస్తే ఆప్రాంతం స్టాక్ పాయింట్ల వద్ద 24 లోపు యూరియా దొరుకే విధంగా రైతులకు యాప్ పై అవగాహన చేస్తున్నారు.ఈ నేపథ్యంలోనే యాప్ ద్వారా బుక్ చేస్తున్న ప్రక్రియను డి ఏ ఓ పుల్లయ్య శుక్రవారం పరిశీలించారు. పి ఎ సి ఎస్,పలు ఫెర్టిలైజర్ షాప్ లలో యాప్ ద్వారా రైతులకు ఆన్లైన్ చెపించారు.అనంతరం ఆయన మాట్లా డుతూ..యూరియా కోసం రోజంతా ఇబ్బందులు పడకుండా రైతులకు సంబంధించిన వివరాలు యాప్ ద్వారా ఆన్లైన్ చేస్తే వెంటనే ఆయా షాప్ లలో తెచ్చుకోవచ్చని రెండ్రోజుల్లోనే 5వేల బ్యాగ్ యూరియా కోసం కొణిజర్ల లో బుక్ చేసుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ డి ఏ కరుణ శ్రీ, ఏ ఓ బాలజి, ఏ ఈ ఓ లు,రైతులు ఉన్నారు.

# భయభ్రాంతులకు గురి చేస్తున్న ఫైనాన్సర్ల

**–అక్రమంగా ఇళ్లలోకి చొరబడి సామాన్లు బయటకు లాగుతున్న**

**–సిబ్బంది ని అడ్డుకున్న గ్రామస్తులుli**





**కల్లూరు,జనవరి 30 ( సూర్య న్యూస్)**

ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కుటుంబాలపై అమానుష ప్రవర్తన ఎన్ఎస్పి ఎస్టీ కాలనీలో కలకలం రేపింది.మున్సిపాలిటీ పరిధి ఎన్ఎస్పి ఎస్టీ కాలనీలో పిన్ కేర్ ఫైనాన్స్ సంస్థ సిబ్బంది వ్యవహారం తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా లోన్ బకాయి చెల్లించలేకపోయిన కుటుంబాలపై ఫైనాన్సర్లు హద్దులు దాటి దౌర్జన్యానికి పాల్పడిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. స్థానికుల వివరాల ప్రకారం,ఏ యు ఫైనాన్స్ సంస్థ ఎన్ఎస్పి ఎస్టీ కాలనీలోని పలువురు పేద కుటుంబాలకు లోన్లు మంజూరు చేసి నెలకు ఒకసారి, కొన్నిసార్లు 15 రోజులకోసారి వడ్డీతో సహా వసూళ్లు చేస్తోంది. అయితే ఇటీవల ఒక మహిళ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండటంతో లోన్ బకాయి చెల్లించలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో కొంత గడువు ఇవ్వాలని కుటుంబ సభ్యులు ఫైనాన్స్ సిబ్బందిని వేడుకున్నప్పటికీ వారు ఏమాత్రం కనికరం చూపలేదని బాధితులు ఆరోపిస్తున్నారు.ఇదే సమయంలో లోన్‌కు షూరిటీగా ఉన్న వ్యక్తి ఇంట్లోకి ఫైనాన్స్ సిబ్బంది అక్రమంగా చొరబడ్డారని సమాచారం. ఆ వ్యక్తి ఇంట్లో లేని సమయంలో టీవీ, గ్యాస్ సిలిండర్, ఫర్నిచర్ తదితర గృహోపకరణాలను బలవంతంగా బయటకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించారని స్థానికులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న కాలనీ వాసులు సంఘటనా స్థలానికి చేరుకుని అడ్డుకోవడంతో ఫైనాన్స్ సిబ్బంది దౌర్జన్యంగా ప్రవర్తించారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. లోన్ కడతామని పలుమార్లు ప్రాధేయపడినప్పటికీ ఫైనాన్స్ సిబ్బంది బెదిరింపులకు పాల్పడుతూ, బాధితుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే వ్యాఖ్యలు చేశారని బాధితులు వాపోయారు. “మీరు చనిపోతే ఇన్సూరెన్స్ వస్తే మాకు సరిపోతుంది” వంటి అమానుష వ్యాఖ్యలు చేసి మానసిక వేదనకు గురిచేశారని తెలిపారు. ఈ వ్యాఖ్యలు విన్న స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పేదలు, బలహీన వర్గాలపై ఫైనాన్సర్ల ఈ తరహా అక్రమ ఆగడాలు సహించరాదని కాలనీ వాసులు పేర్కొన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా, చట్ట నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇళ్లలోకి చొరబడి సామాన్లు ఎత్తుకెళ్లడం నేరమని వారు స్పష్టం చేశారు. ఫైనాన్స్ సంస్థల వసూళ్లపై అధికార యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు బాధితులు సిద్ధమవుతుండగా, పిన్ కేర్ ఫైనాన్స్ సంస్థపై కేసు నమోదు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఫైనాన్సర్ల దౌర్జన్యాలపై ప్రభుత్వం, పోలీసులు తక్షణమే స్పందించి పేద ప్రజలకు రక్షణ కల్పించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# ముగిసిన నామినేషన్ ప్రక్రియ

**– సత్తుపల్లి మున్సిపాలిటీ లో చివరి రోజు 92, మొత్తం 154 నామినేషన్ లు దాఖలయ్యాయి.**




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తు పల్లి మున్సిపాలిటీలో శుక్రవారం చివరి రోజు వివిధ రాజకీయ పార్టీల నుంచి 92.నామినేషన్లు దాఖలయ్యాయి. సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 23 వార్డులకు గాను బీఆర్ఎస్ 54. కాంగ్రెస్ 50, సిపిఎం 1, టిడిపి 1, బిజెపి 24, ఇండిపెండెంట్లు 15, మొత్తం 92. గత మూడు రోజుల నుంచి నమోదైన నామినేషన్లు 23 వార్డులకు గాను మొత్తం 154 అభ్యర్థులు నామినేషన్ దాఖలైనట్లు సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ కె.నరసింహ తెలిపారు.

# మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించిన వాసవి క్లబ్ సభ్యులు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్,సత్తుపల్లి మండల పట్టణ ఆర్యవైశ్య సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక మున్సిపల్ ఆఫీస్ ప్రాంగణంలో మహాత్మా గాంధీ కి ఘన నివాళు లర్పించడమైనది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వందనపు సత్యనారాయణ మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన అహింస మార్గాన్ని అనుసరిస్తూ ప్రజలంతా సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ అధ్యక్షులు కాటేపల్లి దుర్గారావు, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మల్టిపుల్ పోలిశెట్టి శ్రీ శివకుమార్, రీజియన్ చైర్పర్సన్ పోకూరి కృష్ణ ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యుడు వనమా నరేష్, మాజీ గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, మాజీ కౌన్సిలర్ మల్లూరు అంకమరాజు, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు దోసపాటి ప్రసాద్, కిరాణా మర్చంట్ అధ్యక్షులు నడిపల్లి లక్ష్మీనారాయణ, లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ పెనుగొండ రమేష్, గుండు




ఉమామహేశ్వరరావు, కొత్తూరు కోటేశ్వరరావు అనుమోతు సుబ్బారావు, సూరంపల్లి ఫణి కుమార్, కాకర్ల జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం రైల్వే స్టేషన్ అడ్డా ఆటో యూనియన్ అధ్యక్షులు గా మాలోత్ లక్ష్మణ్ నాయక్ ఎన్నిక

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



ఖమ్మం రైల్వే స్టేషన్ ఆటో డ్రైవర్స్ యూనియన్ రిజిస్టర్ నెంబర్ బి./312/డి.సి.ఎల్ – –ఖమ్మం ఎన్నికలు శుక్రవారం జరిగాయి.ఈ సందర్భంగా మొత్తం యూనియన్ సభ్యులు 57 ఓట్లు ఉండగా 39 ఓట్లు పోలైనవి,1 ఓటు చెల్లలేదు. అందులో ప్రత్యర్థి తూరుగంటి రాము పైన మాలోత్ లక్ష్మన్ 38 ఓట్ల మెజార్టీతోటి గెలుపొందడం తో ఆయనను ప్రెసిడెంట్ గా ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు గా ఎన్నికైన మాలోత్ లక్ష్మణ్ నాయక్ ఈ ఎలక్షన్స్ కు సహకరించిన రైల్వే అధికారులు, వన్ టౌన్ పోలీస్ , ఆర్పిఎఫ్ పోలీసు , జి ఆర్ పి పోలీసు అధికారులకు డ్రైవర్ల అందరికీ క్రూ తెలియజేస్తూ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ బాధ్యులు ఎస్కే మీరా, జిలాని, హుస్సేన్, ఇమామ్ షా, గంగుల నరసయ్య, జిల్లా ఉపేందర్ ,రాసమల్ల రాజారావు, ఆరింపుల సారయ్య, శ్రీను, ఉపేందర్, వెంకటేశ్వర్లు, ఆనందు, భాస్కర్, సైదులు, వీరన్న, ప్రసాదు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో వివిధ వార్డుల్లో నామినేషన్లు దాఖలు చేసిన జనసేన అభ్యర్థులు

**మధిర సూర్య మేజర్ న్యూస్**





ఖమ్మం జిల్లా మధిర మున్సిపాలిటీ ఎన్నికల్లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ బలపరిచిన 6వ వార్డు అభ్యర్థి దేవినేని వెంకటేశ్వర్లు s/o పుల్లయ్య 18వ వార్డు అభ్యర్థి వల్లపరుపు సాయి తేజs/o జానకి రామయ్య, అభ్యర్థి మందటపు రామకృష్ణ ,ఒకటో వార్డు అభ్యర్థి మోదుగుల రమ్య, జనసేన పార్టీకి చెందిన అభ్యర్థులు మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేయుచున్నారు మధిర టౌన్ లో జనసేన కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి అభ్యర్థులతో నామినేషన్ దాఖలు చేసినారు ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మరియు మున్సిపల్ కోఆర్డినేటర్స్ తాళ్లూరు డేవిడ్ అనుముల నరేష్ తోట రమేష్ తాళ్లూరి గోపి పగడాల పవన్ జనసేన పార్టీ మహిళలు నాయకురాలు తోట దీపకళ మరియు ఖ = ా అనంత రామకృష్ణ ,మందడపు రామకృష్ణ మోదుగుల, రమ్య బడుగుల, వీరబాబు జనసేన పార్టీ నాయకులు( జుఇ:-ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర నాయకులు) పాల్గొన్నారు.

## బోడియా తండాలో ముమ్మరంగా పారిశుద్ధ పనులు..



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**
మండలంలోని బోడియా తండ లో పరిశుద్ధ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి సర్పంచ్ బోడ వీరు నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం వీధి దీపాల మరమ్మత్తులు మురుగు కాలువల పూడిక తీత పనులు పర్యవేక్షించారు. రహదారి వెంబడి పిచ్చి మొక్కలు తొలగింపుతోపాటు తాగునీటి సరఫరా కోసం నూతన గేటువాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నూతన సర్పంచిగా ఏర్పడిన నేను గ్రామంలో పారిశుద్ధ్యం తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జె.సంతోష్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, వార్డు సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు...

## మసీదు అభివృద్ధికి కృషి చేస్తా

### కట్టా కృష్ణార్జునరావు

**వైరా సూర్య ఆర్సి :--**



వైరా మున్సిపాలిటీ ఐదవ వార్డు సిపిఎం పార్టీ బలప రిచిన బి ఆర్ ఎస్ అభ్యర్థి కట్ట స్వరూప రాణి పోటీ చేస్తుందని విజయానికై కట్టా కృష్ణార్జునరావు “శు క్రవారం” మసీదులో (దువా) ప్రార్థనలు చేశారు అనంతరం కట్టా మాట్లాడుతూ జరగబోయే వైరా మున్సిపాలిటీ ఎన్నికలలో చైర్ పర్సన్ అభ్యర్థిగా తన సతీమణి పోటీ చేస్తుందని అందుకు ముస్లింలు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. తనను గెలిపిస్తే ముస్లిం మైనార్టీలకు అన్ని విధాల సహకరిస్తానని.ముస్లింలకు స్మశాన వాటికకు రహదారి. ఈద్గా స్థలానికి తన వంతు కృషి చేస్తానని. అదేవిధంగా అర్ధాంతరంగా ఆగిన షాది ఖానాను త్వరితగతిన పూర్తి చేయిస్తానని ముస్లిం సోదరులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు. షేక్ గౌస్. మొహమ్మద్ లాల్ మియా. తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఎర్రజెండాలు రెపరెపల సిపిఐ అభ్యర్థుల నామినేషన్

### – పాల్గొన్న భాగం హేమంతరావు, దండి సురేష్

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**





ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా 28, 29, 30, 31,32 ,24 ,19, 16, 3 వార్డులకు సిపిఐ అభ్యర్థులు శుక్రవారం అట్టహాసంగా నామినేషన్లు దాఖలు చేశారు. తొలుత ఎర్రజెండాల రెపరెపల నడుమ ద్విచక్ర వాహన ర్యాలీగా నామినేషన్ కేంద్రం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా అభ్యర్థుల నామినేషన్లలో సిపిఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్, మెడకంటి చిన్న వెంకటరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, నాయకుడు చిన్న సైదిరెడ్డి పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపాలిటీ నాయకులు, యువజన సంఘం సభ్యులు, మహిళా సమైక్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 1వ వార్డు కౌన్సిలర్ బరిలో కాంగ్రెస్ అభ్యర్థిగా వరపర్ల బాబురావు

**వైరా సూర్య ఆర్సి :--**



వైరామున్సిపాలిటీలో 1వ వార్డు కౌన్సిలర్ బరిలో కాంగ్రెస్ పార్టీ నుంచి వరపర్ల బాబు రావు పోటీ చేస్తున్నారు. శుక్రవారం నాడు భారీ జన సందోహంతో, ర్యాలీతో 1 వ వార్డ్ కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ నుంచి నామినేషన్ దాఖలు చేసినారు. ఎప్పటినుంచో కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల పాత్ర పోషిస్తు,ప్రతి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అనునిత్యం పనిచేస్తూ ఉన్నారు. నామనేషన్ దాఖలు చేసిన అనంతరం అభ్యర్థి బాబురావు మాట్లాడుతూ ఎన్నో రోజులుగా పార్టీ కోసం పని చేసిన తనకు ఒక అవకాశం కల్పించి ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ నుంచి తనను గెలిపించగలరని మనవి చేస్తున్నాను అన్నారు. ఒకటవ వార్డు కౌన్సిలర్ గెలిస్తే యువకుడైనటువంటి బాబురావు అందరికి అందుబాటులో ఉంటూ అందరికీ మంచి సేవ చేస్తాడని, మంచి వ్యక్తిని గెలిపించుకుంటే ఒకటో వార్డును అన్ని విధాల అభివృద్ధి పథంలో ముందు ఉంటుందని ఓటర్లు అంటున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లోకి చేరిన బి ఆర్ ఎస్ నాయకులు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



భారత రాష్ట్ర సమితికి చెందిన ఇద్దరు నాయకులు శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. 7వ వార్డు రాజీవ్ కాలనీ మాజీ కౌన్సిలర్ షేక్ అబ్దుల్లా , వీరిశెట్టి సురేష్ వీరిద్దరూ బి ఆర్ ఎస్ హయాంలో సత్తుపల్లిలో కౌన్సిలర్ గా పనిచేసి ఆ పార్టీలో ముఖ్య నాయకులుగా చలామణి అయ్యారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఇద్దరికీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు .



సూర్య

శనివారం 31 జనవరి 2026

# ముగిసిన మధిర మున్సిపాలిటీ నామినేషన్ల పర్వం

- చివరి రోజు భారీగా నామినేషన్లు దాఖలు

-కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల్లో పెరిగిన టెన్షన్ బీఫామ్ కోసం ఎదురుచూపులు..







**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** మధిర మున్సిపల్ ఎన్నికలకు నిన్నటితో నామినేషన్ పర్వం ముగిసింది. శుక్రవారం చివరి గడువు కావడంతో పెద్ద ఎత్తున నామినే షన్లు దాఖలయ్యాయి. చివరి రోజు కావడంతో ఆశావహుల్లో టెన్షన్ మొదలైంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ సిపిఐ సిపిఎం తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీల నుంచి పోటీకి సిద్ధమైన నేతలు టిక్కెట్ల కోసం కుస్తీలు పడుతున్నారు. సీనియర్ నేతలను కలుస్తూ అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. రిజర్వేషన్ కు అనుగుణంగా పోటీకి సిద్ధమవుతున్నారు. సర్వేల ఆధారంగా సీట్ల కేటాయింపుకు సిద్ధమైన పార్టీల నేతలు ప్రకటించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇంతవరకు కాంగ్రెస్ పార్టీ ఎవరికి బీ-ఫామ్ ప్రకటించకపోవటంతో సర్వత్ర చర్చనీయాంశమైంది. టిడిపి సీపీఐ తో పొత్తులు ఖరారు కాకపోవడంతో ఎవరికి వారే రిజర్వేషన్ల ప్రకారం ఆ యా వార్డులో నామినేషన్ దాఖలు చేశారు. చైర్మన్ పీఠం రిజర్వేషన్ జనరల్ మహిళా అభ్యర్థి కావడంతో మధిర మున్సిపల్ పీఠంపై గట్టి పోటీ ఉందనే చెప్పాలి. కాంగ్రెస్ తరపున పోటీకి భారీ ఎత్తున సీనియర్ నేతలతో పాటు యువ నేతలు పోటీకి సిద్ధమై నామినేషన్లు దాఖలు చేశారు. ఒక్కోక్క వార్డుకు 3 నుండి 5గురు పైగా దరఖాస్తులు స్వీకరించిన పార్టీ నేతలు సర్వేల ఆధారంగా టిక్కెట్ కేటాయించడంతో పాటు బీ-ఫామ్ అందజేయనున్నారు. ఇంతకాలం టిక్కెట్ల కోసం ఎదురు చూసిన నేతలకు పోటీ పెరగడంతో టెన్షన్ మొదలైంది. ఎవరికి వారే పార్టీ బీఫామ్ కొరకు ప్రయత్నాలు చేస్తున్నారు. బీఆర్ఎస్ తరపున కూడా మున్సిపాలిటీ లో పోటీ భారీగా పెరిగింది. ఆయా పార్టీలో సీనియర్ నేతలు బీ ఫామ్ ఇవ్వకుంటే రెబల్ గా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇరు పార్టీలలో రెబల్స్ బెడద తప్పే పరిస్థితి కనిపించడం లేదు. నామినేషన్ల ఉపసంహరణకు ఇంకా మూడు రోజులు గడవు ఉన్న కారణం చేత ఎవరికి బీఫామ్ అందుతుందో ఎవరికి అందదు వేచి చూడాల్సిందే.

# విశ్వశాంతి లో ఘనంగా గాంధీజీ వర్ధంతి

- విద్యార్థులకు అవగాహన పోటీలు.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** దేశ స్వాతంత్ర్యం, ఐక్యత కోసంప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను ఎల్లప్పుడూ స్మరిస్తానని ,మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాన్ని అనుసరిస్తాననీ.భారతదేశ గౌరవం, అభివృద్ధి కోసం బాధ్యతాయుత పౌరుడిగామెలుగుతానని విశ్వశాంతి విద్యార్థులు శుక్రవారం ప్రతిజ్ఞ చేశారు.భారత జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి (జనవరి 30 ) ను అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా నిర్వహిస్తారు.ఈ అంశంపై విశ్వశాంతి లో విద్యార్థులకు అవగాహన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కొద్దిసేపు మౌనం పాటించి భారత జాతిపితకు నివాళులర్పించారు.రఘుపతి రాఘవ రాజారాం పతిత పావన సీతారాం , ఈశ్వర అల్లా తేరే నాం సబ్ కో సన్మతి దే భగవాన్ అంటూ మతసామరస్యాన్ని, సత్యం, శాంతి, అహింసను బోధిస్తూ ..మహాత్మా గాంధీ ఎంతో ఇష్టపడిన భజన ద్వారాపాడిన పాటను విద్యార్థులు ఆలపించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లను లబ్దిదారులు త్వరితగతిన పూర్తి చేయాలి.. ఏఈ

-హౌసింగ్ కార్పొరేషన్ డీఈఈ సాయిరామ్ రెడ్డి

-సింగరేణి మండలంలోని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల పోస్ట్ ఫ్యాక్టో వెరిఫికేషన్..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణిటకారేపల్లి జనవరి 30ఊతెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేయాలని హౌసింగ్ కార్పొరేషన్ డీఈఈ సాయిరామ్ రెడ్డి సూచించారు. సింగర్టణి మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల పోస్ట్ ఫ్యాక్టో వెరిఫికేషన్ ను సాయిరామ్ రెడ్డి అధ్వర్యంలో హౌసింగ్ కార్పొరేషన్ అధికారులు శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా సాయిరాం రెడ్డి మాట్లాడుతూ.. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ప్రభుత్వం ఈ పథకాన్ని పటిష్టంగా కొనసాగిస్తుందని తెలిపారు. ఇండ్లు పొందిన లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా నిర్మాణ పనులు చేపట్టాలని నిబంధనల మేరకు స్టేజీల వారీగా నిధులు లబ్ధిదారుల ఖాతాలోనే జమవుతున్నాయనీ చెప్పారు.తెలంగాణ ప్రభుత్వం పేదలకు కల్పించిన అవకాశాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి హౌసింగ్ ఏఈ నాగేంద్ర బాబు,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# చొప్పకట్లపాలెంలో పశు వైద్య శిబిరం



**బోనకల్ సూర్య (మేజర్** వైరా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో చొప్ప కట్లపాలెం గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డా. అన్వేష్ పశువుల్లో గర్భాశయ వ్యాధులు, ఇతర వ్యాధులకు చికిత్స అందించారు. పశువులకు గర్భకోశ చికిత్స, చూడి పరీక్షలు నిర్వహించారు. పశువుల్లో కృత్రిమ గర్భధారణ పై రైతులకు అవగాహన కల్పించారు. పశు వైద్య శిబిరాలను పాడి రైతుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కాటేపల్లి అశ్విని, ఉపసర్పంచ్ పల్లా కొండలరావు, సంస్థ సూపర్వైజర్ జావీద్ మోతుకూరి వెంకటేశ్వర్లు, గోపాలమిత్ర ప్రవీణ్, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 14 వ వార్డు నుండి నామినేషన్ వేసిన కాంగ్రెస్ నాయకులు పింగళి సామెలు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా శుక్రవారం నాడు సత్తుపల్లి పట్టణ మున్సిపాలిటీలోని 14 వ వార్డు నుండి సీనియర్ కాంగ్రెస్ నాయకులు పింగళి సామెలు నామినేషన్ వేయడం జరిగింది. సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గా పింగళి సామెలు నామినేషన్ వేసినారు.

# క్రీడల్లో రాణించాలి...తహశీల్దార్ అరుణ




**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)** విద్యార్థుల బంగారు బౌష్యత్ కోసం చదువుతో పాటు క్రీడలలో ముందుండాలని తహశీల్దార్ నారపోగు అరుణ అన్నారు. సిఎం కప్ 2025-2026 సంవత్సరం గాను రెండోవ ఎడిషన్ మండల స్థాయి క్రీడలను పులిపాటి ప్రాంగణం లోని మైనార్టీ గురుకుల పాఠశాల యందు శుక్రవారం నిర్వహించారు.క్రీడల పోటీలు ప్రారంభానికి ముఖ్యాతిథులుగా కొణిజర్ల తహశీల్దార్ నారపోగు అరుణ,సిఎం కప్ నిర్వహణ కమిటీ చైర్మన్ ఎంపీడీఓ హర్ష హాజరై.కోర్టులో వున్న క్రీడాకారులను పరిచయం చేసుకొని వాలీబాల్,కోకో ఆటలను ప్రారంభించారు.ముందుగా క్రీడ స్ఫూర్తికి సంబంధించిన జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన స్థాయికి ఎదగాలంటే పట్టుదలతో చదవాలని దానితో పాటు క్రీడలు కూడ ఎదుగుదలకు దోహదపడతాయని జాతీయ,అంతర్జాతీయస్థాయిలో పథకాలు సాధించిన క్రీడాకారుల గురించి వివరించారు.మండల స్థాయి లో గుర్తింపు వున్న క్రీడ కారులు జిల్లా,రాష్ట్ర దేశలేవల్ తో పాటు అంతర్జాతీయ స్థాయి వరకు వెళ్ళేవారు గ్రామ స్థాయి నుండే గుర్తింపు వుంటుంటుందన్నారు. ఈకార్యక్రమంలో సిఎం కప్ కన్వీనర్ ఏం ఈ ఓ అబ్రహం,ఎస్కే రంజాన్,మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జితేష్ పాల్గొన్నారు.

# ఉసిరికాయలపల్లి గ్రామంలో దొంగల హల్చల్..

**-రోజుకొక ఇంటికి కన్నం వేస్తున్న దొంగలు..**
**-అర్ధరాత్రి ఇంటి తలుపులు పగలగొట్టి దొంగతనానికి ప్రయత్నిస్తున్న దొంగల ముఠా**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి జనవరి 30ఊమండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామ పంచాయతీలో గత కొద్ది రోజులుగా గుర్తు తెలియని దొంగలు గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.కిరాణా షాపులు ఇంట్లో ఎవరు లేని ఇల్లులను ఎంపిక చేసుకొని అర్ధరాత్రి ఇంటి తలుపులను కిటికీలను పగలగొట్టి ఇంట్లోని సామాన్లు ఎత్తుకెళ్తున్నారు.అదేవిధంగా కిరాణా షాపులనే టార్గెట్ చేసి షాపు తాళాలు పగలగొట్టి షాపులో



ఉన్నటువంటి అన్ని వస్తువులను ఎత్తుకెళ్తున్నారు.దొంగలు సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులు మొక్కులు చెల్లించడానికి వెళతారని ఆసరా చేసుకుని ఇంట్లో మనుషులు లేని ఇళ్లను ఎంపిక చేసుకొని దొంగత నాలకు పాల్పడుతున్నారు.గ్రామస్తులు ఇంటిని వదిలిపెట్టి సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లడానికి భయపడుతు న్నారు.ప్రస్తుతం గ్రామంలో జరుగు తున్న పరిణామాలకు భయభ్రాం



తులకు గురవుతున్నారు.గ్రామస్తులు పోలీస్ శాఖ వారిని తక్షణమే స్పందించి ఇలాంటి సంఘటనలు జరగకుండా చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.

# నేటి సూర్య దినపత్రిక క్యాలెండర్ డైరీని ఆవిష్కరిస్తున్న తాసిల్దార్..

**- రెవెన్యూ అధికారుల క్యాలెండర్ను కూడా ఆవిష్కరించిన అధికారులు..**







**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి జనవరి 30ఊసింగరేణి మండల కేంద్రంలో నేటి సూర్య దినపత్రిక కేలండర్ డైరీ ఆవిష్కరణ,మండల తాసిల్దార్ రమేష్ డిటి ఆర్ఐ, కారేపల్లి ఎస్సైబైరు ప్రత్యేకంగా ఆవిష్కరించారు. గోపి సూర్య దినపత్రిక అంచలంచెలుగా ఎంతో పేరు ప్రఖ్యాతలు సమాజంలో సంపాదిస్తుంది. ప్రజల సమస్యలు ప్రభుత్వాలకు తెలియజేయడం ప్రభుత్వము నుండి వచ్చే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయటం,ఈ సూర్య దినపత్రిక వార్తలను ఎప్పటికప్పుడు ప్రజలలోకి వెళ్తుంది.నేటి సూర్య దినపత్రిక దమ్మున్న పత్రిక.మండల రెవెన్యూ అధికారులు రెవిన్యూ క్యాలెండర్ ని కూడా ఆవిష్కరించారు.తాసిల్దార్ రమేష్ ఆర్ ఐ జగదీష్ డిటి డిప్యూటీ తాసిల్దార్ అధికారులు కార్యాలయ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బెల్ట్ షాపు నిర్వాహకుల వేధింపులతో మహిళ మృతి

**- మృతదేహంతో బెల్ట్ షాప్ నిర్వాహకుల ఇంటిముందు ఆందోళన..**

**వేంసూర్ మేజర్ సూర్య న్యూస్.**

వేంసూరు మండలం అడసర్లపాడు గ్రామంలో బెల్ట్ షాపు నిర్వాహకుడు ఉప్పతల వీరస్వామి అతని కుటుంబ సభ్యుల వేధింపుల కారణంగానే అదే గ్రామానికి చెందిన ఉప్పతల భవాని(35) అనే మహిళ శుక్రవారం నాడు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపించారు. బెల్ట్ షాప్ నిర్వాహకుడు, అతని కుటుంబ సభ్యులు భవానిని ఇంటి వద్ద దాడి చేసి తీవ్రంగా దుర్భాషలాడారని అందువల్ల తీవ్ర మానసిక ఒత్తిడికి లోనై ఆమె మృతి చెందినట్లు వారు పేర్కొన్నారు.ఈ ఘటనపై న్యాయం చేయాలంటూ మృతురాలి మృతదేహంతో బెల్ట్ షాప్ నిర్వాహకుడి ఇంటి ముందు కుటుంబ సభ్యులు, బంధువులు ఆందో



ళనకు దిగారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని ఎస్సై కవిత తెలిపారు.

# ఆరవ వార్డుకు నామినేషన్ దాఖలు చేసిన ప్రముఖ వైద్యురాలు డాక్టర్ కాపా చంద్రకళ



**వైరా సూర్యా ఆర్సీ:--**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు కు కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రముఖ వైద్యురాలు లయన్స్ క్లబ్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ సతీమణి డాక్టర్ కాప చంద్రకళ నామినేషన్ సమర్పించారు అభిమానులుహాజరైతమమద్దతునుతెలియజేశారు. వైద్యురాలిగా లయన్స్ క్లబ్ ద్వారా సేవలందించి అన్ని వర్గాల ప్రజల నుంచి ఆదరణ పొందిన కాపా మురళీకృష్ణ దంపతులకు ప్రత్యేక గుర్తింపు ఉంది. క్లబ్బు ద్వారా అనేక సేవలందిస్తూ మురళీకృష్ణ దంపతులు ప్రజల సమస్యలపై అవగాహన, అందుబాటులో ఉండే సేవ మార్గం, ప్రతి ఒక్కరితో స్నేహపూర్వకంగా మెలగగలగడం వారికిబలంగా మారాయి. పార్టీతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధికి అవసరమైన పనులను ముందుకు తీసుకెళ్లే సామర్థ్యం వారి కి ఉందన్న నమ్మకం ప్రజల్లో వ్యక్తమవుతోంది.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి దృక్పథాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలకపాత్రపోషించడానికి సిద్ధమయ్యారు .వార్డు లో మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా పని చేస్తానని వారు స్పష్టం చేస్తూ వస్తున్నారు. అన్ని వర్గాలను కలుపుకుంటూ, సమిష్టి అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నవారి నాయకత్వం విజయపథంలో దూసుకుపోతుందనే అభిప్రాయం 6వ వార్డు ప్రజల్లో బలంగా వినిపిస్తోంది ఈ నామినేషన్ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కంటి హస్పటల్ నిర్వాహకులు ఉంద్రు శ్యాంబాబు తోటకూర శ్రీకాంత్ చింతలపూడి వెంకటేశ్వరరావు లగడపాటి ప్రభాకర్ రావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సదస్సు బ్రోచర్ ను ఆవిష్కరించిన మంత్రి సీతక్క

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో మార్చి 6,7 తేదీలలో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ సదస్సు బ్రోచర్ ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి సీతక్క ఆవిష్కరించారు.శుక్రవారం సమ్మక్క -సారక్క ల జాతర వద్ద ఆవిష్కరించారు. ఎకోస్ ఆఫ్ ది పాస్ట్,బీమ్స్ ఆప్ లైట్ ఎక్స్ ప్లోరింగ్ ది సైంటిఫిక్ పినామినా బీహైండ్ తెలంగాణ అర్కిటెక్చర్ అనే అంశం పై మార్చి 6,7తేది లలో జాతీయ స్థాయి లో సదస్సు నిర్వహించ నున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...ప్రస్తుత పరిస్థితులలో మంచి అంశం పై సదస్సు నిర్వహించటం అభినందనీయం అన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు పరిశోధనల పై ఆసక్తి పెరుగుతుందని అన్నారు.సదస్సు ను విజయవంతం చేయాలని కోరారు.అదే విధంగా జాతర లో సేవలు అందించేందుకు వచ్చిన ఎన్ఎస్ఎస్ విభాగం వాలంటీర్లను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ డాక్టర్ నర్సింగ్ శ్రీనివాసరావు,కాలేజీ అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ శ్రీనివాసరావు, ఈసం నారాయణ పాల్గొన్నారు.



# ఎందరో మహానుభావులు.. అందరికీ వందనాలు

## -సీతారామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొనండి

**వైరా సూర్య ఆర్సి :--**

వైరా లో ని అలుగుల వద్దదాసాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారంనాడు జరగబోయే కార్యక్రమానికి అందరూ ఎంతో ఉదారంగా స్పందించి స్వామి వారి కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు ముందుకు వచ్చి దాతలు సహాయ సహకారాలు అందిస్తున్నందుకు అందరికీ కూడా ఒక్కసారి మా ఆలయ కమిటీ తరపునకృతజ్ఞతలుతెలియజేస్తున్నామని చావా శ్రీనివాసరావు చింత నిప్పు వెంకటయ్య కమిటీ సభ్యులు తెలిపారు..ఎప్పుడో పురాతన కాలంలో నిర్మించబడినటువంటి ఆలయం కొత్తగా ఆలయాలు నిర్మించడానికి నిర్వహించడానికి మనం ఎంతో ప్రాధాన్యత ఇస్తూ ఉంటాం. కానీ పురాతన కాలం నుంచి ఉన్నటువంటి ఆలయాలని పునరుద్ధరించుకొని వాటిని నిర్వహించుకోవడంలో ఉన్నటువంటి ఔన్నత్యం హిందూ మత సాంప్రదాయాలని పటిష్టంగా ముందుకు తీసుకుపోవడానికి ఉపయోగపడే ఈ తత్వము మన హిందూ సమాజంలో గర్వించ దగిన విషయం.. ఆలయ అభివృద్ధి లో కలసి వస్తున్న అందరికీకూడా అభివందనాలు....ఎప్పుడో కాకతీయుల కాలంలో కాకతీయ రాజులకు సామంత రాజులుగా ఉన్నటువంటి పగిడిద్దరాజు- పగిడిద్దరాజు భార్య సమ్మక్క సమ్మక్క కూతురు సారలమ్మ లు వీరోచిత పోరాటం చేసి..అంతర్ధాన మై, అప్పటినుంచి ప్రసిద్ధి పొంది ఎంతో మహత్తు కలిగిన వనదేవతలుగా మన రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆరాధించుకుంటున్నారు ..అలాగే మన దాసాంజనేయ స్వామి దేవాలయం కూడా పురాతన కాలం నుంచి అక్కడ స్వయంభుగా వెలిసినటువంటి ఆలయము. ఆలయాన్ని అభివృద్ధి పరచుకోవడంలో మనందరం కూడా మన వంతు కర్తవ్యం నిర్వర్తిద్దామని చెప్పి మరొకసారి కోరుకుంటూ ఆదివారంజరగబోయే కార్యక్రమంలో వైరా వాస్తవ్యులు ఆదిత్య డెంటల్ క్లినిక్ నిర్వాహకులు డాక్టర్ భార్గవ్ తండ్రిశ్రీ అయ్యగారి సుబ్రహ్మణ్య శర్మ మన ఆలయంలో జరిగే కార్యక్రమంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి 25 కేజీలు రైసు(1300) అదేవిధంగా



సీతారామచంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవానికి అవసర మగు కల్యాణ సామాగ్రి సుమారు 5100 /- వెరసి మొత్తం 6400/- విరాళంగా అందించారు.. తనవంతు సహాయంగా బానోత్ రామదాసు జూనియర్ అసిస్టెంట్. శాంతి నగర్ , వైరా 1116/- రూపాయలు విరాళంగా ఈరోజు ఫోన్ పే ద్వారా అందజేశారు.. అదేవిధంగా ప్రసిద్ధ డాక్యుమెంట్ రైటర్, వైరా వాస్తవ్యులు స్వర్గీయ ఊటుకూరుకృష్ణమూర్తికుమారుడు ఊటుకూరి పట్టాభి రామారావు కూడా 2100 విరాళంగా ప్రక టించారు....అన్న ప్రసాద వితరణ కోసం ఒకరు రైస్ గుంటి రవి , కందిపప్పు కొదూమూరు గుర్నాధం శ్రీ గురు మెడికల్స్ఒకరు కూరగాయలు, వుయ్యూరు అప్పారావు, మనుబ్రోలు వెంకట కృష్ణ, తదితరులుచావా రవి కిలారు సురేంద్ర బజ్జీలు, కొత్తూరి రమణ , మిట్టపల్లి నాగేశ్వర రావు చౌడవరపు భద్రీ నాధ్ మిట్టపల్లి నరసింహా రావు సంయుక్తం గా జిలేబీ..కేతేపల్లిశ్రీనివాసరావు..పాలు 2800/- విరాళం 5115/- కొణతం రాజారావు 3500 (50లీ.పాలు) రంగా సింహాద్రి, ఒకరు వంట సామాను ,ఒకరు టెంట్ సామాను, ఒకరు వంట తయారీ ,ఒకరుసీతారామచంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవానికి అవసరమగు సామాగ్రిఅయ్యసుబ్రమణ్య శర్మ ఒకరు డెకరేషన్, ఒకరు ట్రాన్స్పోర్టేషన్ , ఫ్లెక్స్ దాతలు అందరూ కూడా తమకు తోచిన రీతిలో తాము సహాయ సహకారాలు అందిస్తున్నారు. అందరికీ కమిటీ తరుపున ధన్యవాదాలు చేస్తున్నామని చావా శ్రీనివాసరావు చింతనపు వెంకటయ్య తెలిపారు.

# ఫుడ్ పాయిజన్ తో 18మంది విద్యార్థులు అస్వస్థత..

## విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

మధ్యాహ్నం భోజనం తిన్న18మంది విద్యార్థులు అస్వస్థత గురయ్యారు. వివరాలు మండల పరిధిలోని బోడియా తండా గ్రామంలో గల ప్రైమరీ స్కూల్ లో 38 మంది విద్యార్థులు చదువుతున్నరు.రోజులాగే విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేసిన కొంత సేపటికి ఫుడ్ వికటించి 18మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనారు.వారిలో కొంత మందికి వాంతులు, విరోచనాలు,కడుపులో నొప్పి రావడంతో ఉపాధ్యాలు వెంటనే విద్యార్థులను ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించి చికిత్స అందిస్తున్నారు.విషయం తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హాస్పటల్లో చేరుకొని విద్యార్థులను పరామర్శించి జరిగిన సంఘటనపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులకు సూచించారు. డిఈఓ చైతన్య జైని,ఆర్డీఓ నరసింహారావు, మండల విద్యాధికారి అబ్రహం విద్యార్థులను పరామర్శించారు.

# మీరు హామీ ఇవ్వండి.. నెరవేర్చే బాధ్యత నాది!

## - ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల సమావేశంలో మంత్రి పొంగులేటి

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

“వార్డుల్లోకి వెళ్ళండి.. జనం సమస్యలను గుండెలకు హత్తుకోండి.. పరిష్కరిస్తామని గట్టిగా హామీ ఇవ్వండి.. వాటిని నెరవేర్చే బాధ్యత తనది” అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఏదులాపురం అభ్యర్థులకు స్పష్టం చేశారు. ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో 32 వార్డుల అభ్యర్థులు, ఇన్-చార్జులతో శుక్రవారం రాత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల వారీగా సమావేశం నిర్వహించిన మంత్రి మాట్లాడుతూ... మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంటే, ఏదులాపురం రూపురేఖలను మారుస్తానని మంత్రి చెప్పారు. అభివృద్ధిలో ఏదులాపురాన్ని రాష్ట్రానికే ఒక దిక్సూచిగా, ఆదర్శ మున్సిపాలిటీగా నిలబెట్టే బాధ్యత తనదేనని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధిలో ఏదులాపురాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు



తన వంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రచారంలో భాగంగా ప్రతి వార్డులోనూ తాను స్వయంగా పర్యటించి ప్రచారం నిర్వహిస్తానని వెల్లడించారు. ప్రత్యర్థుల ఎత్తుగడలను చిత్తు చేస్తూ, దూకుడుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వార్డు, జోనల్ ఇన్-చార్జులు, అభ్యర్థులు సమన్వయంతో ప్రతి ఓటరును కలిసి కాంగ్రెస్ వైపు తిప్పుకోవాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ ఫలాలను వివరిస్తూనే, అభివృద్ధి పట్ల వారికున్న నిబద్ధతను చాటిచెప్పాలన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకోవడమే ఏకైక లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని మంత్రి పొంగులేటి దిశానిర్దేశం చేశారు.

# నేటి నుంచే పొంగులేటి ప్రచార హోరు

## - ఏదులాపురం మున్సిపాలిటీలో మంత్రి పర్యటన ఖరారు

## - వార్డుల వారీగా ప్రచార షెడ్యూల్ విడుదల

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రేపటి (శనివారం) నుంచి ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో విస్తృతంగా పర్యటించనున్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన వార్డుల వారీగా పర్యటిస్తూ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. ఈ మేరకు మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పర్యటనకు సంబంధించిన వివరాలను శుక్రవారం రాత్రి ఓ ప్రకటనలో వెల్లడించారు. ఉదయం 07:30 గంటలకు 6వ వార్డులో పర్యటన ప్రారంభం కానుంది. అనంతరం 08:00 గంటలకు 5వ వార్డులో,08:30 గంటలకు 4వ వార్డులో ఆయన పర్యటిస్తారు. ఉదయం 09:00 గంటలకు 3వ వార్డు, 25వ వార్డుల్లో మంత్రి ప్రచారం నిర్వహించనున్నారు. కావున ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు ఇన్ చార్జ్ లు, జోనల్ ఇన్ చార్జ్ లు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని దయాకర్ రెడ్డి కోరారు. మంత్రి పర్యటన నేపథ్యంలో ఆయా వార్డుల్లో స్థానిక నాయకులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

# సుదర్శన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వితంతువులకు నిత్యవసర సరుకులు పంపిణీ





**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో ఉన్న ఎలోహిమ్ ప్రార్థన మందిరం నందు సుదర్శన్ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్, పాస్టర్ జగదీష్ పాల్ ఆధ్వర్యంలో 30 మంది వితంతువులకు 60 వేల రూపాయల విలువ గల నిత్యవసర సరుకులను శుక్రవారం మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, సర్పంచ్ బలుసుపాటి.

జయరాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు మాట్లాడుతూ సుదర్శన్ ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా 30 మంది వితంతువులకు నిత్యవసర సరుకులు అందజేయటం చాలా అభినందనీయమని ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులే మిన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ యన్నం పిచ్చిరెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షులు శీలం అక్కిరెడ్డి, ఉప సర్పంచ్ వేమిరెడ్డి.రామిరెడ్డి, రిటైర్డ్ ఏ.ఎస్.ఐ లు కోదండ రామారావు,శీలం.పట్టాభి సీతారామరెడ్డి, గ్రామ పెద్దలు బాణాల. భార్గవ మోహన్ రావు నాగేశ్వరరావు,ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు